వేలాదిప్రజలను ఉత్తేజపరచిన ప్రపంచశాంతిసమితి సమావేశం

నిరాయుధీకరణాది సమస్యలపై నూతనోద్యమాలకు నాంది

ప్రపంచంలో వివిధ రంగాలలో పేరుమోసిన మహావ్యక్తులనేకులు ఇటీవల ఢిల్లీలో సమావేశమయ్యారు మార్చి 24 నుండి 28 వరకు జరిగిన ఈ సమావేశానికి అన్నిఖండాలనుండి ప్రతినిధులు వచ్చారు సామ్రాజ్యవాదానికి, బలప్రయోగానికి వ్యతిరేకంగా పోరాడుతున్న దేశాలనుండి, మానవుని భవిష్యత్తుకై యుద్ధాలు జరుగుతున్న కదనరంగాలనుండి వచ్చిన వారిందులో వున్నారు

ప్రపంచంలో ఇదివరకెన్నడూ కనీవినీ ఎరుగనంతటి విస్తృత ప్రజోద్యమానికి గాయకత్వం వహిస్తున్న ప్రపంచ శాంతి సమితి సమావేశం జరగడం ఇది మొదటిసారి కాదు గతంలో ఈ సమితి సమావేశాలు జరిగాయి అయితే ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఒక ప్రత్యేకత వుంది

యుద్ధాన్ని, బలప్రయోగాన్ని మాను రూపాలు లేకుండా చేయడానికి అపూర్వకార్యాచరణ కలతిరుణంలో ఈ సమావేశం జరగడ మొకటే ఇందుకు కారణం కాదు శాంతికై ఏ దేశం చేస్తున్న ప్రయత్నాలపై నేడు మానవాళిని ఎదుర్కొంటున్న అనేక తీక్షణ సమస్యల పరిష్కారం ఆధారపడివున్నదో ఆ భారతదేశంలో ఈ సమావేశం జరగడమొక్కటే దీని ప్రాముఖ్యతకు కారణం కాదు అన్నిటికన్న ముఖ్యంగా ఈ సమావేశం జరిగిన సందర్భాలపైన, దేశప్రజలపైన ఇది కలిగించిన ప్రభావాన్నిబట్టి దీనికి విశిష్టత వచ్చింది అంతకుముందెన్నడూ ప్రపంచ శాంతిసమితి సమావేశాలు జరిగిన ఏదేశ ప్రజలకూ ఈ అంతర్జాతీయ సంస్థ ఇంత సన్నిహితం కాలేదు

సమావేశానికి సన్నాహాలు

ప్రపంచ శాంతిసమితిని బలపరచడానికై అంతకుముందు జరిగిన అనేక సభల్లో, సమావేశాల్లో – వేలాదిప్రజలు పాల్గొనడం జరిగింది సమితి సమావేశం జరుగుతుందనగానే అనేకమంది కార్మిక, కర్షక, యువజన, విద్యార్థులు గానగల 500 ప్రజా సంఘాలనుండి సందేశాలు వచ్చాయి

శాంతి సమితి సమావేశంలో పాల్గొనడానికై వచ్చిన విదేశ ప్రతినిధులు మహారాష్ట్ర, కర్నాటక, కేరళ, మద్రాసు, ఎంబాయి రాష్ట్రాలలో జరిగిన సభల్లో – సమావేశాల్లో పాల్గొన్నారు. సమితి సమావేశ నిర్వహణకై వచ్చిన విరాళాలు ఏ కొద్దిమందో ఎంపిన పెద్ద మొత్తాలు కాదు దేశంలోని వేలమందులనుండి, గ్రామీణ, పట్టణ ప్రజానీకం నుండి ధన సహాయం వచ్చింది ఇలా వచ్చిన విరాళాలలో 10 నయా పైసల నుండి పెద్ద మొత్తాలు కూడా వున్నాయి

శాంతి ఉద్యమం పట్ల భారత దేశ ప్రజలు చూపిన ఆసక్తి అపూర్వమని చెప్పవలసివుంది అనేక వందల మైళ్ళ నుండి సమావేశానికి వచ్చిన ప్రతినిధులు కూడా కలుపుకొని మొత్తం 600 మంది భారతీయ ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు

ఇంతేకాక, ఢిల్లీలోని వివిధవర్గాల వారు విదేశ ప్రతినిధివర్గాల గౌరవార్థం ఏర్పాటుచేసిన సభలు ప్రపంచ శాంతి సమితి చరిత్రలోనే అపూర్వమైనవి

సన్మాన సభలు

ప్రపంచశాంతి సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ జె డి బెర్నాల్‌కు సమితి సమావేశానికై, విదేశాలనుండి వచ్చిన ఇతర సుప్రసిద్ధ విశ్వవిద్యాలయ ఆచార్యులను సన్మానించడానికై ఏర్పాటు చేసిన విద్యావేత్తల సమావేశానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షుడు డా॥ కోఠారి అధ్యక్షత వహించారు

అదేవిధంగా శాంతిసమితి సమావేశంలో పాల్గొనేందుకై వచ్చిన డి. యస్ ప్రిట్ తదితర న్యాయవాదులకు స్వాగతమివ్వడానికి ఢిల్లీలోని ప్రముఖ న్యాయవాదులు వచ్చారు

భారత పార్లమెంటేరియన్ల శాంతి కమిటీ ఈ సందర్భంలో ఏర్పాటుచేసినసభకూడ పలువుర నాకర్షించింది ఈ సభలో ప్రపంచ శాంతి సమావేశానికి వచ్చిన విదేశాల పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు

మహిళా అంతర్జాతీయ ప్రజాతంత్ర సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి తుంగ్ కాటన్ – సమావేశానికి వచ్చిన ఇతర మహిళల గౌరవార్థం ఢిల్లీలోని మహిళాజనం ఒక మేలా ఏర్పాటు చేశారు ఆ తరువాత భారత జాతీయ సమాఖ్య తదితర మహిళా సంఘాలు వాటికి ప్రత్యేకంగా ఒక తేనీటివిందు ఏర్పాటు చేశాయి

కార్మిక సంఘ కార్యకర్తలు, యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలు ఏర్పాటు చేసిన సమావేశాలు, విందులనుండి వచ్చిన కార్మిక, యువజన, విద్యార్థి ఉద్యమ నాయకులు భారతదేశంలో ఈ ప్రజా ఉద్యమాల నాయకులను కలుసుకొని శాంతి ఉద్యమంపై ఒకరి అనుభవాలు ఒకరికి తెలియజెప్పడానికి అవకాశ మిచ్చాయి

రచయితల సమావేశాలు

ప్రతినిధులుగా వచ్చిన విదేశ రచయితల గౌరవార్థం భారత అభ్యుదయ రచయితల సంఘం ఏర్పాటు చేసిన అనేక సభలు, భారత రచయితల ఆసియా-ఆఫ్రికా సంఘీభావ కమిటీ ఏర్పాటుచేసిన సాహిత్య గోష్ఠులు, తదితర దేశాల కవులు, నవలాకారులు, నాటక కర్తలతో భారతదేశ ప్రముఖ రచయితలకు ఢిల్లీలోని సాహిత్యప్రియులకు పరిచయం కలగడానికి ఎంతో తోడ్పడ్డాయి

ప్రపంచ శాంతిసమితి సమావేశం ఢిల్లీ పౌరులకు చిరస్మరణీయమైంది ఈ సభలూ సమావేశాలూ అల్లనేకాదు సుప్రసిద్ధ భారతీయ సంగీత విద్యాప్రవీణులైన పండిత్ ఓంకారనాథ్ ఠాకూర్, ఉస్తాద్ అలీ అక్బర్ ఖాన్‌లాంటివారు ప్రపంచ శాంతిసమితి గౌరవార్థం గానాలు చేసి, ఈగానాల సభలకు వచ్చిన వేలాది ప్రజలను ఆనందపరవశులు చేశారు

రవీంద్ర శతవర్షంత్యుత్సవం

అన్నిటికన్న ముఖ్యమయిన సాహిత్య సమావేశం రవీంద్ర శతవర్షంతి శాంత్యుత్సవ కమిటీ ఏర్పాటు చేసిన సభ ప్రపంచశాంతి సమితి సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన విదేశ ప్రతినిధులందరూ పాల్గొన్న ఈ సభకు కేంద్ర పాంసృతిక శాఖ మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ అధ్యక్షత వహించారు ఖండాంతరాలనుండి వచ్చిన ప్రముఖుల సభలో ప్రసంగించారు. సభాంతరం రవీంద్రుని సంగీత ఫణితిలో విస్తృత అయిన శ్రీమతి సుచిత్రమిత్ర, శ్రీమతి దేవవ్రత బిశ్వాస్ రవీంద్రుని గేయాలు మధురాతిమధురంగా పాడారు

ప్రతినిధులనేకులు గోవా జాతీయ పదమ్సులోకూడా పాల్గొని పోర్చుగీసు అధిపత్యం క్రింద ఇంకా స్రుగ్గుతున్న భారత భూభాగాలయిన గోవా, దయ్యూ, డామన్ ప్రాంతాలను విముక్తి చేయటానికై భారత ప్రజలు చేస్తున్న పోరాటానికి తమ అండదండలున్నవని చాటారు.

బహిరంగ సభ

అయితే ప్రపంచ శాంతి సమితి ప్రతినిధులు పాల్గొన్న సభలన్నిటిలోకి ముఖ్యమైనది రామలీలా మైదానంలో ఢిల్లీ శాంతి సమితి ఏర్పాటు చేసిన బహిరంగ సభ ఆ సభలో కాంగో, ఆల్జీరియా, లావోస్‌ల నుండి వచ్చిన ప్రతినిధుల ప్రసంగాలు ప్రజల నుత్తేజపరచాయి నగరంలోని కార్మికసంఘాలు ఇతర ప్రజాసంస్థలు ఈ సభను జయప్రదం చేయడానికి తోడ్పడ్డాయి సభకు 25 వేలమంది ప్రజలు రావటం ప్రపంచ శాంతి ఉద్యమానికి, ముఖ్యంగా ఆల్జీరియా, కాంగో, లావోస్ ప్రజల విముక్తి పోరాటానికి భారతప్రజల అండదండలున్నవనే విషయాన్ని ప్రస్ఫుటం చేసింది

సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతో శాంతి ఉద్యమానికి వ్యతిరేకంగా నీచమైన ప్రచారంచేయడానికి తీవ్రప్రయత్నాలు చేసిన కొన్ని పత్రికలకు బహిష్కరణయిన ఈ బహిరంగసభే చక్కని సమాధానం. ప్రపంచశాంతికీ, జాతీయ స్వాతంత్ర్యానికీ చేయూత ఇస్తూ 25 వేలమంది ప్రజలు ఏకకంఠంతో హర్షధ్వానాలుచేస్తూవుంటే, సభాంగణం వెలుపల ఒకమూలలో పదిమంది వ్యక్తులు నిలబడి కేకలు వేశారు అయితే వీరిని ఎవరూ లెక్కచేయలేదు శాంతి ఉద్యమ విరోధులు రెండుచేతులూ ఖర్చుచేసిన డాలర్లు సభలో కేకలు వేయడానికి పోగుచేయగలిగిందల్లా ఈ పదిమందినే

గుత్తపెట్టుబడిదారీపత్రికలు ఎంతో రెచ్చగొడుతున్నప్పటికీ, నిశ్చలంగా నిలిచి శాంతిసమితి కార్యక్రమంలో పాల్గొన్న భారతదేశ ప్రతినిధులకూడ సమావేశాన్ని జయప్రదం చేయడంలో ప్రముఖపాత్ర వహించారు సమితి వివిధ సమస్యలపై వేసినతమిషన్‌లు తమకప్పగింపబడిన పనిని ప్రక్రియంగా నెరవేర్చడానికి వీరంతో తోడ్పడ్డారు

భారతదేశ ప్రతినిధుల్లో ముఖ్యులు పండిట్ సుందర్‌లాల్ (వీరు సమావేశ ప్రారంభంలో స్వాగతోపన్యాసం ఇచ్చారు) శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ (వీరు సమావేశం తుదిలో చేసిన ప్రసంగం శ్రోతల హృదయాలను కదలించివేసింది) శ్రీ దివాన్ చమన్‌లాల్ (నిరాయుధీకరణ కమిషన్ అధ్యక్షుడుగా వీరు తన విధులను ప్రశంసాపాత్రంగా నిర్వహించారు) సుప్రసిద్ధ శాస్త్రజ్ఞుడు శ్రీ డి కోసాంబి, మేజర్ జనరల్ యస్ యస్ సోఢి (యుద్ధ రహిత ప్రపంచప్రదర్శనకు వీరు ప్రారంభోత్సవం జరిపారు) శ్రీ ముల్క్‌రాజ్ ఆనంద్ (రచయితల సమావేశాలను ఏర్పాటు చేయడానికి కృషి చేసిన ముఖ్యుల్లో ఒకరు) శ్రీ విజేశానంద ముఖర్జీ (జ్ఞానాంతర్ సంపాదకుడు) శ్రీ బలరాజ్ సహానీ (సుప్రసిద్ధనిర్మాతలు) పండిట్ ఓంకారనాథ్ ఠాకూర్ (ప్రఖ్యాత గాయకుడు) వీరుగాక వివిధ భారతీయ భాషల్లో ప్రఖ్యాతిగాంచిన కవులు, రచయితలు సమావేశానికి ప్రతినిధులుగా వచ్చారు వారిలో శ్రీయుతులు కిషన్‌చందర్, యశ్పాల్, రాజేందర్ సింగ్ బేడీ, ఫణీశ్వర్ నాథ్ రేణు, కన్హైయా, జగ్దీశ్, పి సి గుప్త అమృత ప్రీతమ్, బల్వంత్ గార్గి, మన్మథ్ రాయ్, మజ్రూహ్ సుల్తాన్‌పురి, జస్టిస్ సార్ అక్బర్, ఫజ్రూల్ రహమాన్, గుర్‌బక్స్‌సింగ్, కె. యస్ వెంకట్రావు, పుట్టపర్తి నారాయణాచార్యులు, ధన్వంత్ ఓరుగూ మొదలగువారున్నారు అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, అఖిలభారత కిసాన్ సభ, జాతీయ మహిళా సమాఖ్య, అఖిలభారత యువజన సమాఖ్య, అఖిలభారతవిద్యార్థి సమాఖ్య, భారత ప్రజాతంత్ర న్యాయవాదుల సంఘం మొదలగు ప్రజా సంస్థల నాయకులూ, నామధార సంస్థల గురువైన మహారాజ్ జగ్‌జిత్ సింగ్, గోవాజాతీయోద్యమ నాయకులగు శ్రీమతి బెర్తా బ్రిగంజా, కాళోఖర్, జార్జిఫెర్నాండెజ్ ప్రభృతులు, అఖిలభారత శాంతిసమితి నాయకులూ, వివిధరాష్ట్ర శాంతిసమితుల నాయకులూ సమావేశం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు

వీరికి తోడు బలీయమైన ప్రజా సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారు, తమతమ రంగాలలో ప్రముఖ స్థానం అలంకరిస్తున్న వారు, కొన్ని వందలమంది దేశం నలుమూలలనుండి మహాసభకు పరిశీలకులుగా వచ్చారు వీరందరినీ కలుపుకొని మాదిరిగా ఈ చరిత్రాత్మకమైన సమావేశంలో భారతదేశ ప్రతినిధివర్గం ఎంత విస్తార ప్రాతిపదిక గలదో, ఎంత బలీయమైనదో అర్థమవుతుంది

ప్రజానీకాన్ని ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలపై ప్రపంచ దృష్టిని కేంద్రీకరించి, వాటిపై సమస్త మైన ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదించినసమావేశంగా ప్రపంచశాంతిఉద్యమ చరిత్రలో ఈ సమావేశం చిరస్మరణీయంగా వుంటుందనడంలో సందేహం లేదు ఈ సమావేశ కార్యక్రమంలో కాంగో, క్యూబా, ఆల్జీరియా, లావోస్ దేశాల ప్రజల ప్రతినిధులు పాల్గొన్న కారణాన కార్యనిర్వాహక సమితి ఈ దేశాలలోని తాజాపరిస్థితులను అవగాహనచేసుకొని, ఆదేశాల ప్రజానీకం నిస్సహాయులు, పోరాటాలకు ఎంతో సహాయకారిగా వుండే నిర్ణయాలను, తీర్మానాలను చేయగలిగింది



చలసాని కాంచనరావు (మృతవీరుడు)
కృష్ణా జిల్లా



పదిరే రాజారెడ్డి (మృతవీరుడు)
గూడూరు, నెల్లూరు జిల్లా

అఫ్రికా ప్రతినిధులు

సమావేశంలో ఆఫ్రికాదేశాల ప్రతినిధులు పాల్గొనడం ప్రత్యేకంగా పేర్కొనదగిన విశేషం దీనికి కారణం ప్రాముఖ్యమైంది. ఆఫ్రికా ఖండం (మిగతా 6 వ పేజీలో)

యుగోగ్ర మురళి

—రమణారెడ్డి

నమస్తే అన్నయ్యా! భావనా శంఖం పూరించి, అదృశ్య హస్తం సారించి, నిన్ను
ఆదర్శాన్ని, నేను యథార్థాన్ని ఆలింగనం చేసుకుంటున్నాను
అమావాస్యనుండి బయల్దేరదీసి లోకాన్ని, అక్షిణ పొర్లుమ వైపుగా నడుపుతున్న నిన్ను
శాస్త్ర మేధస్సుని, నేను కళాహృదయాన్ని అభినందిస్తూ ఉన్నాను
క్షమిస్తావా నా మాటవిని? నువ్వొక ఉన్మత్తుడివనుకుమతులంటేసహిస్తావా? ఋషును, క్రాంతదర్శివి
నిన్ను కనులున్న కబోదులం మేము అనూయపడుతున్నాము
కామనలకు స్థూలరేఖలే కనిపించే మాకూ, సూక్ష్మాంశాలన్నీ జతజేసే శిల్పివి నీకూ
దాశీ గుణము భేదిస్తున్నై! మా తలల్లో గుజ్జువి, అజ్ఞాతం మీది రజ్జువి

* * *

పర్తమానం చక్రవ్యూహానికి సమోచనం నువ్వు భూతాన్నిప్రోదలి అనాగతం ఆవిష్కరిస్తావు
చరిత్ర ఏనుగు కుంభస్థలం మీద అంకుశమై పొడుస్తున్నావు
మస్తుతూ పస్తుతూ కార్యకారణ సంబంధం తెలిపి మాకుచేవ, పాపం కూపంలో దిగి
దాగున్న సౌజన్య సామర్థ్యాల నువర్ణ పాత్రను బయల్పరుస్తావు
విషాద రాహువు గ్రసించని సౌఖ్యం సుధానిధినీ దించుతున్నావు, వేదికి విడాకు లిప్పించి
వెలుగురు, ముళ్ళులేని గులాబిని, రాగల తరాలకై సాధిస్తున్నావు
పాషాణం పొదుగుపండి పయస్సు కురిపించాలని, ఎడారి గొడ్రాలికి పంటలు పుట్టించాలని
నదుల గతులు తిప్పి గిమలను నడిపి, ప్రకృతిని మచ్చిక చేస్తావు

* * *

దైన్యం గుండెలో కొన్నెత్తుటివూటవి నువ్వేనటయ్యా? నువ్వేనా అన్నా
లోకం దుఃఖం వార్నిధ మీది ధైర్యం వారథి?
హీనుల రాణువకు మొగధారువి నువ్వేకదూ? ఊహూ చెప్పు, నువ్వేకదూ
అక్రమం గిరుల నిక్కిన రెక్కలు తెంచిన వజ్రివి?
సమిష్టి చైతన్యంలోనుంచి బోధలశాలువలుతీసి అజ్ఞానం చవిటపర్రలు తడిపించి
మట్టికి సారంపట్టించి, పదనెక్కించే బలంజలం!
సమూహం శల్యాకారానికి కొండ కండలు, సదినెత్తురు, గని నాడులు, పనిసత్తువ
కళగుండె, శాస్త్రంమెదడూ చేకూర్చే విశ్వకర్మవి?

* * *

మరి కదలిరావేం చరిత్రరంగంమీదికి? చాలదూ చీకట్లో దశాబ్దాల తారట్లాట?
నిరాదరణ అవరణంలో అపనిందల కఱుంధుల నలిపివేత?
బారచాపవేం పూచలపలె సాగిన రెండుచేతులు? విప్పుకో ఇక నీ ఛాతీయొక్క విరివి!
సాగించు కాలుముందుకు, అన్యాయం కంఠతలం మీదకు!
అవిగో పనిముట్ల మేళాలూ తాళాలూ, అరుగో అర్ధవస్త్రాలూ అనర్థాల పుత్రులూ
కుచేలుడి నంతూ దూర్వాసుడి గుంపూ విద్వేషిస్తున్నారిప్పుడు
అవిరై పోయింది చూడు అంతలో దౌష్ట్యం, అహ్వానిస్తున్నారు నిన్ను ధాత్రి జనులు
నుస్మితులు స్థిర సంకల్పులు విజయ పారథులు సహచరులు

* * *

కానియ్, అలిసిపడుకొని వుంది చరిత్ర, లేపి ఆ తాటేలును కుందేలుగా చేసేయ్
ప్రణయ మాంద్యంబలినన సంగీతం మీదుగా వినిపించు యుగోగ్ర మురళి
కొనిపో సామాన్యుణ్ణి ఘటనల కొలిమి దగ్గరకు, సమ్మెల సమ్మెటపోట్ల దిగుటకు,
చర్చల రచ్చబండల వద్దకు, నిప్పు నిజమూ చెరిగే గ్రీష్మ గగనంకిందకు
కుబ్జను కాలితో మెలిచి రమణిగా మారుస్తావపుడు, నష్టిరాతల పరువూ పవరూ తీసేస్తావు
కులు చేజిక్కుతాయి, ఖగోళాలు దాపుతాయి, సృష్టికి ప్రభువౌతాడు నరుడు
విజయం మకుటం ధరించి నిర్భయం తనుత్రాణవహించి, సాహసం వీరణం ధ్వనిస్తాడు
పూర్వ రంగానికి భరతవాక్యమూ ఖానపకథకు నాందీ పలుకుతాడు

* * *

నమస్తే అన్నయ్యా, ఊహాగీతం ఆలపించి, స్నేహబాహువు పాడిగించి, నిన్ను
ఆదర్శాన్ని నేను యథార్థాన్ని ఆలింగనం చేసుకొంటున్నాను!

విశాలాంధ్ర

ఆరు (సారా) కథలు 2

మాయ

రచయిత శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి

స్లీపరీ ట్రా పుష్పకు వచ్చినపుడున్నాడు, పెద్ద స్లీడరుగారి యొగుట వినయంగా నిల్చున్నాడు మూర్తి అప్పుడు పెద్ద స్లీడరుగారు మూర్తికి ఒక పెచ్చరిక చేసేరు ఒక ముఖ్యమైన విమయాన్ని గుర్తుంచుకోవలసినవారు కూడాలంటే ఆ విధంగా బతికి కూడుపడగని సలహా చెప్పేరు

"ది ఎర్లి బర్డ్ కాచెస్ ది వర్మ్" అన్నాడు ఇంగ్లీషువాడు పురుగుని పట్టే పిట్ట పొద్దున్నే లేవాలన్నాడు ఇంగ్లీషువాడేం తక్కువ్వాడు కాడు ఏది చెప్పినా బాగా లాభం ఆలోచించి కాని చెప్పడు ఏది చేసినా లాభం కోసం తప్ప చెయ్యడు అందుచేత రోజూ వేగరంలేచి వేగం కోర్టుకి వెళ్లి, దగ్గరుండి కోర్టుగేట్లు తీయించు సాయంకాలం చక్కా దగ్గరుండి కోర్టు గేట్లు వేయించి మరీ ఇంటికి ఉండడం మాత్రం ఎల్లప్పుడూ కోర్టుకే కనిపెట్టుకుండు వేళ్యం విధిగుమ్మాలు కనిపెట్టుకుంటూ సక్కలుళ్ళకాన్ని పట్టుకు వెళ్లాడుకాని కొంగలు లేవని కాసుకుంటాయి సాయంకాలం లేవని కాని, మనం చెయ్యాలనీ ఎవరి కూడా అదే నువ్వు బాగుపడాలంటే ఎల్లప్పుడూ కోర్టుకేనిపెట్టుకుండాలి సుధ్యాన్నం క్రికెట్ మాచ్‌కనీ, మూడు గంటలాట సినిమా, సుగోతి సరోటి బిజినెస్ అనీ చక్కట్లు కొడితే కొట్టచ్చు కొడితే మాత్రం బాగుపడవు అనే భావం నేనన భవంమీద చెప్తున్నాను కోర్టంటే ఏమిటో తెలుసా? పెద్ద అడివి హయాంకి తెలుగు పేరు తెలుసా? దుర్గులకొండ అది అడివిలో మనిషన్నవాళ్లు అవుతుంది నువ్వు విని పెట్టే విని మింగేస్తుంది మనం కోర్టు కొచ్చిన పార్టీలని ఆకర్షించాలి కృష్ణుడు ధర్మంఅది ఏం చేస్తాం? అడివిలోకివచ్చిన వాడిది పోరపాటు మనవది కాదు వింటున్నావా? హాయాగాలే కాదు ఇంకా పెద్ద జంతువులున్నాయి. జాగ్రత్తగా ఉండకపోతే అవి మనల్ని తినేస్తాయి అందుచేత కునం ఎల్లప్పుడూ బహు పరాగ్రా ఉండాలి ఉండకపోతే తరుచు పార్టీలే మనల్ని తినేస్తాయి అనుకోలేం అంతా అగ ఉంది నువ్వు నేనూ ఏంచెయ్యగలం? ఈ పాడులోకానికి తగిట్టుగానే న్యాయం నిలబెట్టేను ఇంగ్లీషువాడు ఈ కోర్టూ ఈ లా పుస్తకాలూ, ఈ స్లీడరీ ఎట్టాలూ, ఈ సాక్షి గిరులూ ఇకన్నీ వాడి భిక్షేనన్న సంగతి మర్చిపోకు మాయ లేస్తే ఇవేవీ లేవని తెలుసుకో పార్టీ ఏ కోర్టుకి వెళ్లాలంటే ఆ కోర్టుకి వెళ్లడానికి కాగలిగిన కోర్టులున్నాయి ఏ జడ్జికి ఏ తీర్పు కావాలంటే అది తీర్చడానికి వచ్చిన న్నీ తీర్చులున్నాయి ఏ విధంగా కావలిస్తే ఆ విధంగా సాక్ష్యాలు పలకడానికి దేశంలో కావలసినంతమంది దొంగసాక్ష్యస్థానాలు సుప్పడానికి మనం ఉన్నాం సివిల్ కేసులనీ, క్రిమినల్ కేసులనీ, సాక్ష్యంతోనే సంబంధం కాని, సత్యంతో సంబంధం లేదు న్యాయం, ధర్మం, సత్యం మాటుంచేయించు కాని అంతామాయేనని తెలుసుకోవడానికి ఆలస్యమౌతున్నప్పుడు, ఇదంతా మనం ఏం చేసినాసరే, పాపం మనకెలా అంటుకుంటుంది? అంటుకోడానికి వీల్లేదు పాపాలంటూ ఏమైనా ఉంటే, తీర్పు చెప్పారు కాబట్టి, ఆ పాపాలన్నీ జడ్జీలవి ఖర్చులన్నీ పార్టీలవి లంచాలన్నీ పాత్రులవి గుమాస్తాలవి ఫీజులన్నీ నువ్వు ఇంగ్లీషువాడు మనకిస్తానన్న న్యాయంఅది ఆకులన్నీ ప్రజలవి ఆపిల్ చెట్టునీ అభిమాన్లనీ వాళ్ళ దేశంలోనూ అంతే, మన దేశంలోనూ అంతే మనకి వాడు చెప్పిన పారమే అది పని కూలి పెధకల్లో లాభం బుగతది ఏమైనాఅంటే, ఎదురుతిరిగితే మన సాయానికి కోర్టు బుస్సాయి జెయిర్రుస్సాయి ఇవి లేకపోతే ఇంగ్లీషువాడి రాజ్యమేలేదు గొప్ప మాయగాడు! మన దేశంలచ్చి మన ఉప్పు మనకే అమ్మి నా ఉప్పు తిన్నావు. నాకు విశ్వాసంగా ఉండేవా?" అని అడగగలిగినవాడు ఎంత మాయగాడో ఆలోచించుకో కోర్టులూ, జెయిళ్ళూ మనకి చక్కగా కట్టించేడు నుంచి నుంచి బంగళాలు తాకట్టించుకున్నాడు ఆఖర్నయినా ఏంచేశాడు? అక్కడా అక్కడా చలాయించిన ట్టుగ్గి ఇక్కడకూడా కూలి పెధకలు పెత్తనం చలాయిస్తారేమోనని అనుమానం తగిలింది అసలంతే మోసం వస్తుందేమోనన్న భయం కలిగింది వెంటనే సాటిపూవుకార్లకి రాజ్యం అప్పజేసి చల్లగా తెరవెనక్కి జారుకున్నాడు గొప్ప మాయగాడు

వ్యాపారం వ్యాపారంగానే ఉంది లాభాలు లాభాల్లాగానే ఉన్నాయి ఏదైనా కొట్టుంటే అంతా సుఖపెధకల్లే అయింది గొప్ప మాయగాడు! గొప్పమాయగాడు" అని ముగించేసి పెద్ద స్లీడరుగారు ఇంగ్లీషువారి గుణగణాన్ని వర్ణించడంలో ఆయుకి వర్లు తెలీకు ఆనంద పారవశ్యంతో నిమీలిత నేత్రుడై కూటాడతాడు ఆయుకే కాని ఆడద్దా? ఏ ఇంగ్లీషువాడితోనో ఒకడితోనో ఏనాడో తేలిపోయుండుకు

మాయగాళ్లకి ప్రపంచంలో అంత పలుకుబడుందనీ, వాళ్లని స్తుతించేవారంత గంది పెద్దలున్నా నీ మూర్తికి తెలియక కొంచెం గాభరాపడ్డాడు

అది చూసి పెద్ద స్లీడరుగారు, "నీనికల్ గా మాటాడేసినట్లోయ్! సత్యం చెప్పేంతే! బుర్రా తీసేసి చూసే అంతా అంతే! కరేం గాభరా పడకు" అన్నారు

గురువుగారు ఓపిగ్గా అంత చెప్పినప్పటికీ మూర్తికి ఆయన ఉపదేశం కంట బట్టలేదు అతనికి జ్ఞానోదయం కాలేదు పెద్దలు చెప్పిన ఆ పాఠాలు అర్థం కాకపోయేసరికి ఈ యేడాది సమయం అతనికి కర్కు లోతుకు పోయేయి అట్టుగా కొంచెమైనా సానదీస్తే కాని అసలు మనిషి కాగలడు లేడు

ఓ రోజు సాయంకాలం కాలుగ్గిట్టలకి అతను తిలవంయాగా, పెద్దగా ఇంటివైపుకి కీర్తనలూ ఉంటే, అతన్నెగరో కొడుకుండి వచ్చి భుజం పట్టుకు ఆపేసి ఆపగానే అతను తుళ్ళిపడి పడిపోబోయేడు పడిపోకుండా పట్టుకు నిలబెట్టగలిగి వచ్చింది

ఓ గొద్దలాటి మనిషి అతివ్వో కళ్ళకి చెప్పడం ప్రారంభించేడు

"బాబూ! ఆడవనిమాగా అతిక్షుచేసి తెచ్చాగ ఇప్పుడిప్పుడే కొమ్ములు రిమాండేయింగ తిరుగుతేం పెద్దదిగాదు చిన్న సాగతిరుపు జామీనమీద దాన్ని తిప్పుకొని ఇదుగో వీడు, నేను జామీనుదార్లం ఇదిగో మా ఆస్తి సర్టిఫికెట్టు, అయిదు విచ్చురూపాయలు కట్టేశాక కాని కాయితంమీద కలం పెట్టేశాడు గ్రామ్ముస్థబు ముద్దాయి పెనుగుడు వీడూ మా పక్కాడా ఏదో గ్రిణం యిచ్చుకుంటాడు దయచేసి, మనిషిగా బైకి తిప్పు"

అని పక్కనే మరో గొద్దలాటి మనిషున్నాడు అతను గరో జామీనుదారు ఎడంగా, కుకు కక్కుగా ఓ కలభయ్యేళ్ల మనిషి నిల్చున్నాడు

అతను ముద్దాయి పెనిమిటి

ఆ పెనిమిట్టి "ఇయ్యాలా! బాబుగారికేదో కొంత ముందిస్యాలా" తన వాళ్లిద్దరూ కూటాలు వేసేరు

పెనిమిటి కొంచెం కుందుకట్టు మీదున్నాడు

"మనిషిని ముందు తిప్పుకుగా" అన్నాడతను

"డబ్బివ్వక పోతే మనిషిని ఎలా తీస్తాడు?"

"ఏసికాలు సా దగ్గిరకాదు! ముందేసి మనిషిని తిప్పుకుగా"

"డబ్బు తియ్! మనిషిని తీస్తాడో"

"మనిషిని తిప్పుకుగా. ఆ యాళ్ల డబ్బు తీస్తాగా"

ఇలా కొంత ఘర్షణజరిగేసరికి మూర్తి ఓ జామీను పిటీషను రాసి, జామీనుదార్లిద్దరి సంతకాలు తీసుకుని, కోర్టులో ఎవరికి వాళ్ళకి పారేయించేసి, విడుదల కావడానికి వారంటు జెయిలుకి పంపించి, తీసిన డబ్బుని తెల్లచెట్టుకొంటూ ఇంకా ఇచ్చేదేమీటా ఉంటే, జామీనుదారుని అడిగి తీర్చి అతను

"ఏం?" అన్నాడు మూర్తి

"ఇలాగండి చెప్తా." అన్నాడతడ్డ

"ఆ చెప్పండి"

"ఇంకొంచెం ఇవ్వాలండి"

"ఒప్పేసి చెప్పండి"

"బాబూ! తి రల్లెక్కడ?"

"ఎందుకూ?"

"ఆవ నిమిషిని చేపు తరుపి దగ్గిరకి తీసుకొస్తాం"

"ఎందుకు?"

"కేసుకూడా తమరే వాదించుదురు గాని!"

"ఎరే!"

"వందకి తిక్కుకి చెయ్యకండి"

"ఇవ్వ కలవా?"

"పు నుంది ఇవ్వకేం చేస్తుంగి?"

"రే"

"ఎదేమైనాసరే, యాకైకి తిక్కు కి దిక్కుండి"

"సరే"

"కే చెప్పిన అంకెమీద అలా వేలి పడండి.

ఇచ్చేట్టు నే మాస్తాగ అవ్వుం ఈ మొగుడు లంజకొడుకు కాణీ కడు కాని అదిలాకాదు"

"సరే తేప్పర పడండి"

"కట్టడీగా తీసుకొచ్చి కట్టి పడేశా? కాని, చురి, సుగ్గుమ్మ కూడా ఓ కంట కనిపెట్టాలి తెలుసు"

"ఎందుకూ?"

"ఎందుకా?! కనిపెట్టు"

"అంటే" "

(మిగతా 6 వ పేజీలో)

H. R. CHARITIES FUND

సిక్కిం లాటరీ

మొత్తం ప్రైజులు రూ 2,00,000లు పైగా అన్ని గ్యారంటీ ప్రైజులే

డ్రా తేదీ 20-5-61

టిక్కట్లు 12-5-61 వరకు మాత్రమే కొనుటకు

మొదటి ప్రైజు రూ 1,00,000 లు

రెండవ ప్రైజు రూ 20,000 లు, 3 వ ప్రైజు రూ 2,000 లు, 4 వ ప్రైజు రూ 5,000 లు, 5 వ ప్రైజు రూ 4,000 లు

ఇంకా మరి 3,000 లు లగాయతు రు 20 లు వరకు యున్నో వందల ప్రైజులు.

ఒక టిక్కట్టు రూ 1-15 న పైసె, 4 టిక్కట్లు రూ 3-15 న పైసె, 10 టిక్కట్లు రూ 6-65 న పైసె 19 టిక్కట్లు రూ 10-00 లు

ఇంకా మావద్ద యివ్వడు సిద్ధముగావున్న ఇతర టిక్కట్లు

బళ్ళిగోట కాశీజి లాటరీ టిక్కట్లు రూ 1-15 న పైసె
డిటో 4 టిక్కట్లు రూ. 3-15 న పైసె
(ముగింపు తేది 9-5-61)

కలకత్తా రెడ్ క్రాస్ స్వీపు టిక్కట్లు రూ 1-15 న పైసె
(ముగింపు తేది 30-4-61)

నేపాల్ భాగ్యోదయ లాటరీ టిక్కట్లు రూ 1-25 న పైసె
(ముగింపు తేది 7-5-61)

శ్రీ భగవతి ఛారిటీ ఫండు టిక్కట్లు రూ 1-15 న పైసె
(ముగింపు తేది 31-5-61)

R W A C ఛారిటీ ఫండు టిక్కట్లు రూ. 1-15 న పైసె
(ముగింపు తేది 13-6-61)

కలకత్తా రేస్ క్లబ్

కళ్ళికోటలాటరీ టికెట్లు
టికెట్లు రు 1-15 పైపోస్టేజీసహా
ఇ టికెట్లు రు 4-50 } ఏడుప్రయాణము
9 .. రు 7-00 } లక్షరూపాయలు
19 .. రు 12 00 } బహుమతులు
ప్రస్తుతి పరిమితులు టికెట్లు తోపంపబడును
గమనికై పైటికెట్లు అన్నులకు కేటరింపవలసినవి మరియు మాకు అందినవారు
పత్రములు తిప్పివున్నారు కోరిన టికెట్లు (.....) టికెట్లు తో
పంపబడును మీ మనీఆర్డర్లు యాకలించి పంపబడును
స్థిరపరచబడ్డ
జనతా బనియన్లు
టికెట్లు కొనుటకు ఆఖరు తేదీ 25 జూలై
ఆడ్వాన్సు పొందండి
ఒ 20/-, 60/- లేక 200/-
రెండు సంవత్సరాలకాలపు కొలతలు 18 50 - పై, ఒక రూపాయి, రెండు రూపాయలు చెల్లించాలి.
JANATA Pilot
Qutab Road, DELHI
జనతా బనియన్లు
జనతా నిట్టింగ్ కో
తిరుపూరు



నాకాస్
నేటికాండ ఉబ్బసపు వ్యాధితో బాధపడ నవసరంలేదు. ఈ వ్యాధి నిర్మూలనకుగాను 80 సంవత్సరాల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి, పరిశ్రమ క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధం. ఎంతో మొండి వ్యాధికైనను తక్షణమే బాధ నివారింప జేయుటయేగాక కొంతకాలము సేవించిన తిరిగి చూపెట్టదు
ప్రతి బొ॥ కు 3-75 పోస్టేజి ప్రత్యేకం
ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ - 3

1 వ ప్రయిజు రు 1 00,000 గెలవండి
కళ్ళికోట లాటరీ (K. C. C F)
పొట్ట ముగింపు తేదీ 26-5-61 డ్రా తేదీ 11-6-61
గత 10-1-01 డ్రాలో రు 6,40,675 లు ప్రయిజులు యిచ్చినారు.
1 టికెట్టు రు 1/ 3 టి 2-50, 6 టి 4-50, 19 టికెట్లు రు 12/ 4 బుక్కులు రు 40/- ఏజంట్లకు స్పెషల్ టరంస్.
వెంటనే మీ డబ్బు అధికారము పొందిన డిస్ట్రిబ్యూటర్లకు పంపండి.
గుంటూరు ఎతిరాజులు
శ్రీ పాండురంగా జనరల్ స్టోర్స్, మెయిన్ రోడ్డు విజయవాడ-1

FUNDAMENTALS OF MARXISM LENINISM
This important book presents in popular form the fundamentals of Marxism Leninism as a single and integral science The exposition is based on the works of Marx Engels and Lenin and on decisions and documents of the Communist Party of the Soviet Union generalising its rich experience
The main parts of this 891 pages are The Philosophical Foundations of the Marxist Leninist World Outlook, The Materialist Conception of History Political Economy of Capitalism Theory and Tactics of the International Communist Movement Socialism and Communism
Price Rs 2 44 Reg Postage Rs 2 05
Book Your Orders Now !
Visalaandhra Publishing House, Vijayawada
Peoples Book House, Hyderabad
Adcraft

ఆంధ్రప్రదేశ్‌లో ముద్రణా పరిశ్రమ హీన పరిస్థితి

రాష్ట్ర ప్రభుత్వంచే ప్రాంతీయ ముద్రణాలయాల స్థాపన అవశ్యకత

మన దేశంలోని యితర రాష్ట్రాలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడివుందనటంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. ప్రభుత్వరంగంలోగాని, ప్రయివేట్ రంగంలోగాని చెప్పుకోతగ్గటుగా మన రాష్ట్రంలో పరిశ్రమలులేవు. రాష్ట్రాన్ని పారిశ్రామికపరంచేసి, ఉత్పత్తిని పెంపుజేసి రాష్ట్రంలో సంపదను స్థిరంగా ఎక్కువజేయుటకు కృషి చేయవలసిన అగత్యం ప్రస్తుతం ఎంతైనా ఉన్నది. రోజు రోజుకూ అపరిమితంగా పెరిగిపోతున్న నిరుద్యోగుల సంఖ్యను చాలావరకు అధికట్టుటకు సర్వవిధాలా కృషిచేయవలసి ఉన్నది.

ఈ దిశగా మన రాష్ట్రంలో ముద్రణ పరిశ్రమను తీసికొందాము. ఈ రోజు యీ పరిశ్రమను రాష్ట్రంలో ఎంతదీనావస్థలోవున్నదో అందరికీ తెలిసినదే. సాంకేతికంగా ఈ ముద్రణ రంగంలో మద్రాసు, బొంబాయి, కలకత్తాలు కొంతవరకు పరిపూర్ణ స్థాయిని అందుకోగలిగాయి. కాని మన రాష్ట్రం ఈ ముద్రణ రంగంలో కొట్టుకుపోతూనే ఉంది. కాని ముందడుగు వేయడంలేదు. ఈ లోపానికి కారణం కాలాన్నుకు ప్రభుత్వం ఈ పరిశ్రమ మీద శ్రద్ధ చూపకపోవటమే. ఈ పరిశ్రమపై ప్రభుత్వానికి ఉదాసీనత ఎక్కువగావుంది. ప్రభుత్వం కాస్త శ్రద్ధచూపించి యుండి వుంటే ఈ పాటికి రాష్ట్రంలో కూడా యితరరాష్ట్రాలతో సరితూగేది.

ప్రింటింగ్ స్కూలు

ఇతర రాష్ట్రాలలో ముద్రణ పరిశ్రమ పెంచిన అభివృద్ధికి కారణం రాష్ట్ర పాలకులు యితర రాష్ట్రాల లెక్కన రాష్ట్రానికి కూడా ప్రింటింగ్ స్కూలు ఏర్పరచడం. ఈ స్కూలు స్థాపనకై దాదాపు రెండు సంవత్సరాలుగా నేను ప్రయత్నించేయున్నాను. కాని ప్రభుత్వం యీ విషయంపై మౌనం వహించి యుండడం శోచనీయం. ఈ స్కూలు వల్ల ఆశించే లాభములు అనవి. ఈ రంగంలో కృషి చేయుచున్న ప్రముఖ కాలేజీలకు నేందుకు యీ స్కూలు గొప్పదోహదం కాగలదు. ఇదేగాక, ప్రస్తుతం ప్రభుత్వ సాంకేతికపరిశ్రమలలో ముద్రణ విభాగానికి కావలసిన అభ్యర్థులకు తగిన సదుపాయములు లేవు. పుస్తకములు, పీలబిస్, ప్రాంకీలబ్సు మున్నగునవి కావలసిన అంగుళాటులో లేవు. ఈ స్కూలు స్థాపించినచో యీ పరిశ్రమలకు కావలసిన అభ్యర్థులకు చాలా ఉపయోగముండును. ప్రభుత్వం యిప్పటికైనా అనగా యీ జూన్ నెలలో ప్రింటింగు స్కూలును స్థాపిస్తారని ఆశిద్దాం.

ఇకపోయి ముద్రణ పరిశ్రమ ప్రభుత్వరంగంలో ఎలాంటి పరిణామ స్థితిలో వున్నదో పరిశీలిద్దాం. ఇందుకు ఉదాహరణగా ప్రభుత్వ ముద్రణాలయములనే తీసికొందాము. మన రాష్ట్రంలో ప్రభుత్వపు ముద్రణాలయము మిక్కిలి అసంతృప్తికరంగా నిలిచియున్నవనే విషయం నిర్వివాదాంశం. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి అనేకసార్లు కాగితాలద్వారా తెచ్చినప్పటికీ సంతృప్తికరమైన మార్పులు యింతవరకూ ప్రభుత్వం చేసుకుండా వుండడం శోచనీయం. రాష్ట్రంలో ప్రభుత్వరంగంలో ముద్రణ ప్రెస్సున్నవి పోలీసు లైన్లు, కొన్ని పండిట్ పంతులు వారు కూడా అనేక ముద్రణాలయములు ప్రాంతీయ జిల్లాలవారీగా స్థాపించుటకు అవకాశము మన్నారని తెలియవస్తున్నది. అందువల్ల మన ప్రభుత్వానికి చేయు సహకరించి సదుపాయాన్ని విధాలా మన రాష్ట్రంలోని ప్రభుత్వ ముద్రణాలయములకు ప్రాంతీయ ముద్రణాలయములు ఏర్పరచుటలో ఎలాంటి సంకోచమూ పొందకుండా ఆమోదించి త్వరలో అమలులో పెట్టాలని కోరి చేయుచున్నాను.

ప్రెస్ కార్మికుల పరిస్థితులు

ఇక ప్రైవేట్ రంగంలో ఎలాంటి పరిస్థితులున్నదీ పరిశీలిద్దాం. ప్రైవేట్ రంగంలో దాదాపు 10 శాతం కంటికి పైగా యీ పరిశ్రమలో పని చేయుచున్నారు. కాని వారికి కనీస జీతం లభించుటలేదు. కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేదు. గృహ నిర్మాణాలలో నేడు. ప్రభుత్వ ప్రెస్సు కార్మికులున్నారు. ప్రభుత్వాధికారులు ఇప్పటికైనా యీ అవాంఛనీయ పరిస్థితులను గుర్తించి ప్రభుత్వ ప్రెస్సులలోని అవకతవకలను సరిచేసి కార్మికులకు కనీస సౌకర్యాలను కలిగించేయుదురని భావిస్తున్నాను. ప్రభుత్వ ప్రెస్సులను ఇంకా అభివృద్ధి చేయుటకు చేయాల్సిన పని లోకంలోనిది. కర్నూలులోని ప్రెస్సు నుంచి యంత్రసామగ్రిని, కార్మికులను బదిలీచేయడం జరుగుతున్నదేకాని, వాటిని హైదరాబాద్‌కు తరలించకుండా అభివృద్ధిచేయుటకు ఎలాంటి ప్రయత్నమూ జరుగలేదు. మరుమిక్కిలి అభివృద్ధినీ, ఉత్పత్తినీ అరికట్టి, కార్మికులపాలి చురుకుదనమును, కార్యశక్తిని తగ్గించి ప్రభుత్వానికి అనవసర రవాణాల మూలంగా ధన నష్టం కలుగచేస్తున్నారు. ఇట్టివి నిర్వాయలను చేయు అధికారుల నిర్లక్ష్యమైఖరిని ప్రభుత్వం గర్హించక పోవడం శోచనీయం.

ప్రాంతీయ ముద్రణాలయాలు

మన ప్రజాస్వామ్యంలో వికేంద్రీకరణకు అతిముఖ్య స్థానమిచ్చాయున్నది మాటల్లోనే గాని చేతల్లో కనిపించటం లేదంటే అతిశయోక్తి కాదు. వికేంద్రీకరణ మూలంగా తక్కువఖర్చులతో, తక్కువ కాలంతో పనులను నిపుణతతో చేయవచ్చునని నిర్ధారణాన్ని నమ్మవలసి అవసరం యెంతయున్నా ఉండగా ముద్రణ పరిశ్రమలలో ఈ సిద్ధాంతాన్ని యెందుకు అనుసరించకూడదు? ఇందు మూలముగా అనేక లాభములు గలవని మాట - నిర్వివాదాంశం. ప్రభుత్వం యిప్పటికైనా ప్రాంతీయ ముద్రణాలయములను స్థాపించవలసిన అవసరం ఎంతైనా వుంది. దీనిపై శీఘ్రగతి సమగ్రమైన పథకాన్ని ప్రభుత్వానికి సమర్పించడం కూడా జరిగింది. ఈ పథకం ప్రకారం మన రాష్ట్రంలో ముఖ్యమైన ప్రదేశాలలో 6 ప్రెస్సులను స్థాపించవచ్చునని తెలియజేయబడి యున్నది. ప్రభుత్వమునకు పై పథకములోనేను సమర్పించిన తర్వాతి పై పథకము వలెనే మైసూరు ప్రభుత్వంవారు వారి రాష్ట్రంలో యీ ప్రాంతీయ ముద్రణాలయములను స్థాపించినారు. వారి పథకం ప్రకారం మైసూరు రాష్ట్రాన్ని 4 కమిషనర్ల డివిజన్‌లుగా చేసి ఒక్కొక్క డివిజన్‌కు ఒకపరిపూర్ణమైన ప్రెస్సును, ఒక స్టేషనరీ డిపోను స్థాపించుటకు నిర్ణయం చేయడమైనది. ఆయా డివిజన్లకుసంబంధించిన నోటిఫికేషన్లు, ఫారములు వగైరా ఆయా డివిజన్లలోని ప్రెస్సులలో ముద్రిస్తారట. ఇక బెంగుళూరులోని ప్రభుత్వ సెంట్రల్ ప్రెస్సులో మాత్రం రాష్ట్రంలోని అంతటికి సంబంధించిన పట్టి వారి అనగా రాష్ట్ర గెజిట్ నోటీసులను మాత్రమే అచ్చువేసి స్టాంపులు ఇక డివిజన్ ప్రెస్సులలో జిల్లా గెజిట్లను ముద్రిస్తారట. ప్రస్తుతం బెంగుళూరు, మైసూర్లలోని ప్రెస్సులలో ఆయా డివిజన్లకు పనులు చేయబడుతున్నాయి. ఇదిగాక కర్నూలు ధార్వాడ్‌లలో 15 2 కి ఉత్తరాల వ్యయంతో ప్రాంతీయ ముద్రణాలయములు, వాటికి అనుబంధంగా కార్మికులకు గృహములను స్థాపించుటకు ఏర్పాటు చేయబడ్డాయి.

ఈ ముద్రణ పరిశ్రమ అభివృద్ధి చేయుటకు కేంద్ర ప్రభుత్వమువారు కూడా యిప్పటికే ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నారు. సహకార పద్ధతిలో దేశం అంతటా ప్రెస్సులను స్థాపించుటానికిగాను ఒక పథకమును కిమ్యూనిటీ డెవలప్‌మెంట్ మరియు కోఆపరేషన్ మంత్రిత్వశాఖవారు తయారుచేసి రాష్ట్రములకు అభిప్రాయార్థం పంపించారు. కాని యింతవరకు మన ప్రభుత్వంవారు ఎలాంటి నిర్ణయములను చేసినట్లు తెలియరాదు. ఇకనైనా మన రాష్ట్ర అభిప్రాయాలను అందజేయకపోతే మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ముద్రణా పరిశ్రమలు ఎక్కువగుచున్నందున, అదీగాక త్వరితంగా అభివృద్ధి అగుచున్నట్లు అత్యావశ్యకత తగిన్నిధులు పుస్తకములు, పత్రికలు అవసరం. కనుక వాటిని సరఫరా చేయుటకుగాను ముద్రణ పరిశ్రమను వ్యాప్తి చేయుటకు నాలా అవకాశం ఉంది. ఇటువంటి (సహకార) ముద్రణాలయముల స్థాపనకుగాను కేంద్ర ప్రభుత్వంవారు తమ ఆధీనంలోనిదైన అభిప్రాయములను పంపిన అన్ని రాష్ట్రములవారిని అడిగి యున్నారు. దీనిబట్టి కేంద్ర ప్రభుత్వం వారు కూడా ఆ సేవ ముద్రణాలయములు ప్రాంతీయ జిల్లాలవారీగా స్థాపించుటకు అనుకూలముగా నున్నారని తెలియవస్తున్నది. అందువల్ల మన ప్రభుత్వానికి చేయు సహకరించి పథకము అన్ని విధాలా మన రాష్ట్రంలోని ప్రభుత్వ ముద్రణాలయములకు ప్రాంతీయ ముద్రణాలయములు ఏర్పరచుటలో ఎలాంటి సంకోచమూ పొందకుండా ఆమోదించి త్వరలో అమలులో పెట్టాలని కోరి చేయుచున్నాను.

ప్రెస్ కార్మికుల పరిస్థితులు

ఇక ప్రైవేట్ రంగంలో ఎలాంటి పరిస్థితులున్నదీ పరిశీలిద్దాం. ప్రైవేట్ రంగంలో దాదాపు 10 శాతం కంటికి పైగా యీ పరిశ్రమలో పని చేయుచున్నారు. కాని వారికి కనీస జీతం లభించుటలేదు. కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేదు. గృహ నిర్మాణాలలో నేడు. ప్రభుత్వ ప్రెస్సు కార్మికులున్నారు. ప్రభుత్వాధికారులు ఇప్పటికైనా యీ అవాంఛనీయ పరిస్థితులను గుర్తించి ప్రభుత్వ ప్రెస్సులలోని అవకతవకలను సరిచేసి కార్మికులకు కనీస సౌకర్యాలను కలిగించేయుదురని భావిస్తున్నాను. ప్రభుత్వ ప్రెస్సులను ఇంకా అభివృద్ధి చేయుటకు చేయాల్సిన పని లోకంలోనిది. కర్నూలులోని ప్రెస్సు నుంచి యంత్రసామగ్రిని, కార్మికులను బదిలీచేయడం జరుగుతున్నదేకాని, వాటిని హైదరాబాద్‌కు తరలించకుండా అభివృద్ధిచేయుటకు ఎలాంటి ప్రయత్నమూ జరుగలేదు. మరుమిక్కిలి అభివృద్ధినీ, ఉత్పత్తినీ అరికట్టి, కార్మికులపాలి చురుకుదనమును, కార్యశక్తిని తగ్గించి ప్రభుత్వానికి అనవసర రవాణాల మూలంగా ధన నష్టం కలుగచేస్తున్నారు. ఇట్టివి నిర్వాయలను చేయు అధికారుల నిర్లక్ష్యమైఖరిని ప్రభుత్వం గర్హించక పోవడం శోచనీయం.

ప్రాంతీయ ముద్రణాలయాలు

మన ప్రజాస్వామ్యంలో వికేంద్రీకరణకు అతిముఖ్య స్థానమిచ్చాయున్నదని మాటల్లోనే గాని చేతల్లో కనిపించటం లేదంటే అతిశయోక్తి కాదు. వికేంద్రీకరణ మూలంగా తక్కువఖర్చులతో, తక్కువ కాలంతో పనులను నిపుణతతో చేయవచ్చునని నిర్ధారణాన్ని నమ్మవలసి అవసరం యెంతయున్నా ఉండగా ముద్రణ పరిశ్రమలలో ఈ సిద్ధాంతాన్ని యెందుకు అనుసరించకూడదు? ఇందు మూలముగా అనేక లాభములు గలవని మాట - నిర్వివాదాంశం. ప్రభుత్వం యిప్పటికైనా ప్రాంతీయ ముద్రణాలయములను స్థాపించవలసిన అవసరం ఎంతైనా వుంది. దీనిపై శీఘ్రగతి సమగ్రమైన పథకాన్ని ప్రభుత్వానికి సమర్పించడం కూడా జరిగింది. ఈ పథకం ప్రకారం మన రాష్ట్రంలో ముఖ్యమైన ప్రదేశాలలో 6 ప్రెస్సులను స్థాపించవచ్చునని తెలియజేయబడి యున్నది. ప్రభుత్వమునకు పై పథకములోనేను సమర్పించిన తర్వాతి పై పథకము వలెనే మైసూరు ప్రభుత్వంవారు వారి రాష్ట్రంలో యీ ప్రాంతీయ ముద్రణాలయములను స్థాపించినారు. వారి పథకం ప్రకారం మైసూరు రాష్ట్రాన్ని 4 కమిషనర్ల డివిజన్‌లుగా చేసి ఒక్కొక్క డివిజన్‌కు ఒకపరిపూర్ణమైన ప్రెస్సును, ఒక స్టేషనరీ డిపోను స్థాపించుటకు నిర్ణయం చేయడమైనది. ఆయా డివిజన్లకుసంబంధించిన నోటిఫికేషన్లు, ఫారములు వగైరా ఆయా డివిజన్లలోని ప్రెస్సులలో ముద్రిస్తారట. ఇక బెంగుళూరులోని ప్రభుత్వ సెంట్రల్ ప్రెస్సులో మాత్రం రాష్ట్రంలోని అంతటికి సంబంధించిన పట్టి వారి అనగా రాష్ట్ర గెజిట్ నోటీసులను మాత్రమే అచ్చువేసి స్టాంపులు ఇక డివిజన్ ప్రెస్సులలో జిల్లా గెజిట్లను ముద్రిస్తారట. ప్రస్తుతం బెంగుళూరు, మైసూర్లలోని ప్రెస్సులలో ఆయా డివిజన్లకు పనులు చేయబడుతున్నాయి. ఇదిగాక కర్నూలు ధార్వాడ్‌లలో 15 2 కి ఉత్తరాల వ్యయంతో ప్రాంతీయ ముద్రణాలయములు, వాటికి అనుబంధంగా కార్మికులకు గృహములను స్థాపించుటకు ఏర్పాటు చేయబడ్డాయి.

ఈ ముద్రణ పరిశ్రమ అభివృద్ధి చేయుటకు కేంద్ర ప్రభుత్వమువారు కూడా యిప్పటికే ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నారు. సహకార పద్ధతిలో దేశం అంతటా ప్రెస్సులను స్థాపించుటానికిగాను ఒక పథకమును కిమ్యూనిటీ డెవలప్‌మెంట్ మరియు కోఆపరేషన్ మంత్రిత్వశాఖవారు తయారుచేసి రాష్ట్రములకు అభిప్రాయార్థం పంపించారు. కాని యింతవరకు మన ప్రభుత్వంవారు ఎలాంటి నిర్ణయములను చేసినట్లు తెలియరాదు. ఇకనైనా మన రాష్ట్ర అభిప్రాయాలను అందజేయకపోతే మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ముద్రణా పరిశ్రమలు ఎక్కువగుచున్నందున, అదీగాక త్వరితంగా అభివృద్ధి అగుచున్నట్లు అత్యావశ్యకత తగిన్నిధులు పుస్తకములు, పత్రికలు అవసరం. కనుక వాటిని సరఫరా చేయుటకుగాను ముద్రణ పరిశ్రమను వ్యాప్తి చేయుటకు నాలా అవకాశం ఉంది. ఇటువంటి (సహకార) ముద్రణాలయముల స్థాపనకుగాను కేంద్ర ప్రభుత్వంవారు తమ ఆధీనంలోనిదైన అభిప్రాయములను పంపిన అన్ని రాష్ట్రములవారిని అడిగి యున్నారు. దీనిబట్టి కేంద్ర ప్రభుత్వం వారు కూడా ఆ సేవ ముద్రణాలయములు ప్రాంతీయ జిల్లాలవారీగా స్థాపించుటకు అనుకూలముగా నున్నారని తెలియవస్తున్నది. అందువల్ల మన ప్రభుత్వానికి చేయు సహకరించి పథకము అన్ని విధాలా మన రాష్ట్రంలోని ప్రభుత్వ ముద్రణాలయములకు ప్రాంతీయ ముద్రణాలయములు ఏర్పరచుటలో ఎలాంటి సంకోచమూ పొందకుండా ఆమోదించి త్వరలో అమలులో పెట్టాలని కోరి చేయుచున్నాను.

ప్రెస్ కార్మికుల పరిస్థితులు

ఇక ప్రైవేట్ రంగంలో ఎలాంటి పరిస్థితులున్నదీ పరిశీలిద్దాం. ప్రైవేట్ రంగంలో దాదాపు 10 శాతం కంటికి పైగా యీ పరిశ్రమలో పని చేయుచున్నారు. కాని వారికి కనీస జీతం లభించుటలేదు. కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేదు. గృహ నిర్మాణాలలో నేడు. ప్రభుత్వ ప్రెస్సు కార్మికులున్నారు. ప్రభుత్వాధికారులు ఇప్పటికైనా యీ అవాంఛనీయ పరిస్థితులను గుర్తించి ప్రభుత్వ ప్రెస్సులలోని అవకతవకలను సరిచేసి కార్మికులకు కనీస సౌకర్యాలను కలిగించేయుదురని భావిస్తున్నాను. ప్రభుత్వ ప్రెస్సులను ఇంకా అభివృద్ధి చేయుటకు చేయాల్సిన పని లోకంలోనిది. కర్నూలులోని ప్రెస్సు నుంచి యంత్రసామగ్రిని, కార్మికులను బదిలీచేయడం జరుగుతున్నదేకాని, వాటిని హైదరాబాద్‌కు తరలించకుండా అభివృద్ధిచేయుటకు ఎలాంటి ప్రయత్నమూ జరుగలేదు. మరుమిక్కిలి అభివృద్ధినీ, ఉత్పత్తినీ అరికట్టి, కార్మికులపాలి చురుకుదనమును, కార్యశక్తిని తగ్గించి ప్రభుత్వానికి అనవసర రవాణాల మూలంగా ధన నష్టం కలుగచేస్తున్నారు. ఇట్టివి నిర్వాయలను చేయు అధికారుల నిర్లక్ష్యమైఖరిని ప్రభుత్వం గర్హించక పోవడం శోచనీయం.

ప్రాంతీయ ముద్రణాలయములు

మన ప్రజాస్వామ్యంలో వికేంద్రీకరణకు అతిముఖ్య స్థానమిచ్చాయున్నదని మాటల్లోనే గాని చేతల్లో కనిపించటం లేదంటే అతిశయోక్తి కాదు. వికేంద్రీకరణ మూలంగా తక్కువఖర్చులతో, తక్కువ కాలంతో పనులను నిపుణతతో చేయవచ్చునని నిర్ధారణాన్ని నమ్మవలసి అవసరం యెంతయున్నా ఉండగా ముద్రణ పరిశ్రమలలో ఈ సిద్ధాంతాన్ని యెందుకు అనుసరించకూడదు? ఇందు మూలముగా అనేక లాభములు గలవని మాట - నిర్వివాదాంశం. ప్రభుత్వం యిప్పటికైనా ప్రాంతీయ ముద్రణాలయములను స్థాపించవలసిన అవసరం ఎంతైనా వుంది. దీనిపై శీఘ్రగతి సమగ్రమైన పథకాన్ని ప్రభుత్వానికి సమర్పించడం కూడా జరిగింది. ఈ పథకం ప్రకారం మన రాష్ట్రంలో ముఖ్యమైన ప్రదేశాలలో 6 ప్రెస్సులను స్థాపించవచ్చునని తెలియజేయబడి యున్నది. ప్రభుత్వమునకు పై పథకములోనేను సమర్పించిన తర్వాతి పై పథకము వలెనే మైసూరు ప్రభుత్వంవారు వారి రాష్ట్రంలో యీ ప్రాంతీయ ముద్రణాలయములను స్థాపించినారు. వారి పథకం ప్రకారం మైసూరు రాష్ట్రాన్ని 4 కమిషనర్ల డివిజన్‌లుగా చేసి ఒక్కొక్క డివిజన్‌కు ఒకపరిపూర్ణమైన ప్రెస్సును, ఒక స్టేషనరీ డిపోను స్థాపించుటకు నిర్ణయం చేయడమైనది. ఆయా డివిజన్లకుసంబంధించిన నోటిఫికేషన్లు, ఫారములు వగైరా ఆయా డివిజన్లలోని ప్రెస్సులలో ముద్రిస్తారట. ఇక బెంగుళూరులోని ప్రభుత్వ సెంట్రల్ ప్రెస్సులో మాత్రం రాష్ట్రంలోని అంతటికి సంబంధించిన పట్టి వారి అనగా రాష్ట్ర గెజిట్ నోటీసులను మాత్రమే అచ్చువేసి స్టాంపులు ఇక డివిజన్ ప్రెస్సులలో జిల్లా గెజిట్లను ముద్రిస్తారట. ప్రస్తుతం బెంగుళూరు, మైసూర్లలోని ప్రెస్సులలో ఆయా డివిజన్లకు పనులు చేయబడుతున్నాయి. ఇదిగాక కర్నూలు ధార్వాడ్‌లలో 15 2 కి ఉత్తరాల వ్యయంతో ప్రాంతీయ ముద్రణాలయములు, వాటికి అనుబంధంగా కార్మికులకు గృహములను స్థాపించుటకు ఏర్పాటు చేయబడ్డాయి.

ఈ ముద్రణ పరిశ్రమ అభివృద్ధి చేయుటకు కేంద్ర ప్రభుత్వమువారు కూడా యిప్పటికే ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నారు. సహకార పద్ధతిలో దేశం అంతటా ప్రెస్సులను స్థాపించుటానికిగాను ఒక పథకమును కిమ్యూనిటీ డెవలప్‌మెంట్ మరియు కోఆపరేషన్ మంత్రిత్వశాఖవారు తయారుచేసి రాష్ట్రములకు అభిప్రాయార్థం పంపించారు. కాని యింతవరకు మన ప్రభుత్వంవారు ఎలాంటి నిర్ణయములను చేసినట్లు తెలియరాదు. ఇకనైనా మన రాష్ట్ర అభిప్రాయాలను అందజేయకపోతే మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ముద్రణా పరిశ్రమలు ఎక్కువగుచున్నందున, అదీగాక త్వరితంగా అభివృద్ధి అగుచున్నట్లు అత్యావశ్యకత తగిన్నిధులు పుస్తకములు, పత్రికలు అవసరం. కనుక వాటిని సరఫరా చేయుటకుగాను ముద్రణ పరిశ్రమను వ్యాప్తి చేయుటకు నాలా అవకాశం ఉంది. ఇటువంటి (సహకార) ముద్రణాలయముల స్థాపనకుగాను కేంద్ర ప్రభుత్వంవారు తమ ఆధీనంలోనిదైన అభిప్రాయములను పంపిన అన్ని రాష్ట్రములవారిని అడిగి యున్నారు. దీనిబట్టి కేంద్ర ప్రభుత్వం వారు కూడా ఆ సేవ ముద్రణాలయములు ప్రాంతీయ జిల్లాలవారీగా స్థాపించుటకు అనుకూలముగా నున్నారని తెలియవస్తున్నది. అందువల్ల మన ప్రభుత్వానికి చేయు సహకరించి పథకము అన్ని విధాలా మన రాష్ట్రంలోని ప్రభుత్వ ముద్రణాలయములకు ప్రాంతీయ ముద్రణాలయములు ఏర్పరచుటలో ఎలాంటి సంకోచమూ పొందకుండా ఆమోదించి త్వరలో అమలులో పెట్టాలని కోరి చేయుచున్నాను.



హైదరాబాదు అఖిల భారత కోళ్లప్రదర్శనలో ప్రథమ బహుమతి పొందిన కోళ్లు
కృష్ణాజిల్లా నందిగామలోని కె. కృష్ణమూర్తి మోడర్న్ ఫార్మ్ కోళ్ల పరిశోధన కేంద్రంలోనివి

లకుములను రాష్ట్రవ్యాప్తిగా స్థాపించవచ్చు. ఒక్కటేమాట చెప్పుచున్నాను. ఇది జిల్లా కార్మికులకు మైనా వుండడంవల్ల కనీస సౌకర్యాలను కూడా ప్రభుత్వం కార్మికులకు కలుగజేయలేకపోతున్నది. అదీగాక కరణంలో వుండటంవల్ల కార్మికులకు గృహవసతి ఒక పెద్ద సమస్యగా తయారైంది. ప్రభుత్వ ప్రెస్ కార్మికులకు గృహ వసతిని ఇంతవరకూ చూపలేదు. ఇంకొకటి కార్మికులు ఊరిబయట ముళ్ళకంచెలలో నివసించడంతో వేగానికి దూరభారానికి గురై పారిశ్రామికవేత్తలు వారి ప్రెస్సులకు తగిన్నిధులు పుస్తకములు, పత్రికలు, అవసరం. కనుక వాటిని సరఫరా చేయుటకుగాను ముద్రణ పరిశ్రమను వ్యాప్తి చేయుటకు నాలా అవకాశం ఉంది. ఇటువంటి (సహకార) ముద్రణాలయముల స్థాపనకుగాను కేంద్ర ప్రభుత్వంవారు తమ ఆధీనంలోనిదైన అభిప్రాయములను పంపిన అన్ని రాష్ట్రములవారిని అడిగి యున్నారు. దీనిబట్టి కేంద్ర ప్రభుత్వం వారు కూడా ఆ సేవ ముద్రణాలయములు ప్రాంతీయ జిల్లాలవారీగా స్థాపించుటకు అనుకూలముగా నున్నారని తెలియవస్తున్నది. అందువల్ల మన ప్రభుత్వానికి చేయు సహకరించి పథకము అన్ని విధాలా మన రాష్ట్రంలోని ప్రభుత్వ ముద్రణాలయములకు ప్రాంతీయ ముద్రణాలయములు ఏర్పరచుటలో ఎలాంటి సంకోచమూ పొందకుండా ఆమోదించి త్వరలో అమలులో పెట్టాలని కోరి చేయుచున్నాను.

ప్రెస్ కార్మికుల పరిస్థితులు

ఇక ప్రైవేట్ రంగంలో ఎలాంటి పరిస్థితులున్నదీ పరిశీలిద్దాం. ప్రైవేట్ రంగంలో దాదాపు 10 శాతం కంటికి పైగా యీ పరిశ్రమలో పని చేయుచున్నారు. కాని వారికి కనీస జీతం లభించుటలేదు. కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేదు. గృహ నిర్మాణాలలో నేడు. ప్రభుత్వ ప్రెస్సు కార్మికులున్నారు. ప్రభుత్వాధికారులు ఇప్పటికైనా యీ అవాంఛనీయ పరిస్థితులను గుర్తించి ప్రభుత్వ ప్రెస్సులలోని అవకతవకలను సరిచేసి కార్మికులకు కనీస సౌకర్యాలను కలిగించేయుదురని భావిస్తున్నాను. ప్రభుత్వ ప్రెస్సులను ఇంకా అభివృద్ధి చేయుటకు చేయాల్సిన పని లోకంలోనిది. కర్నూలులోని ప్రెస్సు నుంచి యంత్రసామగ్రిని, కార్మికులను బదిలీచేయడం జరుగుతున్నదేకాని, వాటిని హైదరాబాద్‌కు తరలించకుండా అభివృద్ధిచేయుటకు ఎలాంటి ప్రయత్నమూ జరుగలేదు. మరుమిక్కిలి అభివృద్ధినీ, ఉత్పత్తినీ అరికట్టి, కార్మికులపాలి చురుకుదనమును, కార్యశక్తిని తగ్గించి ప్రభుత్వానికి అనవసర రవాణాల మూలంగా ధన నష్టం కలుగచేస్తున్నారు. ఇట్టివి నిర్వాయలను చేయు అధికారుల నిర్లక్ష్యమైఖరిని ప్రభుత్వం గర్హించక పోవడం శోచనీయం.

ప్రాంతీయ ముద్రణాలయములు

మన ప్రజాస్వామ్యంలో వికేంద్రీకరణకు అతిముఖ్య స్థానమిచ్చాయున్నదని మాటల్లోనే గాని చేతల్లో కనిపించటం లేదంటే అతిశయోక్తి కాదు. వికేంద్రీకరణ మూలంగా తక్కువఖర్చులతో, తక్కువ కాలంతో పనులను నిపుణతతో చేయవచ్చునని నిర్ధారణాన్ని నమ్మవలసి అవసరం యెంతయున్నా ఉండగా ముద్రణ పరిశ్రమలలో ఈ సిద్ధాంతాన్ని యెందుకు అనుసరించకూడదు? ఇందు మూలముగా అనేక లాభములు గలవని మాట - నిర్వివాదాంశం. ప్రభుత్వం యిప్పటికైనా ప్రాంతీయ ముద్రణాలయములను స్థాపించవలసిన అవసరం ఎంతైనా వుంది. దీనిపై శీఘ్రగతి సమగ్రమైన పథకాన్ని ప్రభుత్వానికి సమర్పించడం కూడా జరిగింది. ఈ పథకం ప్రకారం మన రాష్ట్రంలో ముఖ్యమైన ప్రదేశాలలో 6 ప్రెస్సులను స్థాపించవచ్చునని తెలియజేయబడి యున్నది. ప్రభుత్వమునకు పై పథకములోనేను సమర్పించిన తర్వాతి పై పథకము వలెనే మైసూరు ప్రభుత్వంవారు వారి రాష్ట్రంలో యీ ప్రాంతీయ ముద్రణాలయములను స్థాపించినారు. వారి పథకం ప్రకారం మైసూరు రాష్ట్రాన్ని 4 కమిషనర్ల డివిజన్‌లుగా చేసి ఒక్కొక్క డివిజన్‌కు ఒకపరిపూర్ణమైన ప్రెస్సును, ఒక స్టేషనరీ డిపోను స్థాపించుటకు నిర్ణయం చేయడమైనది. ఆయా డివిజన్లకుసంబంధించిన నోటిఫికేషన్లు, ఫారములు వగైరా ఆయా డివిజన్లలోని ప్రెస్సులలో ముద్రిస్తారట. ఇక బెంగుళూ

తయారీలోవున్న కొన్ని తెలుగు చిత్రాలు

ఏప్రిల్ మాసంలో కొన్ని పతాకపుట్టాలు చిత్రీకరించగానే విజయవారి జానపద చిత్రం "జగదేక వీరుడు" పూర్తి కాగలదని తెలుస్తోంది

శ్రీ కె. వి. రెడ్డిగారి దర్శకత్వాన తయారవుతున్న ఈ చిత్రంలో యన్. టి రామారావు, బి. సరోజాదేవి, రేలంగి, ముక్కామల, గిరిజ, సి. యస్. ఆర్. రాజనాల, విజయలక్ష్మి, కళ్యాణం మొదలుగాగలవారు నటిస్తున్నారు.

రచన పింగళి, సంగీతం పెండ్యాల, ఫోటోగ్రఫీ మార్కస్ బార్టలా.

సారథీవారి చిత్రం

సారథీవారు తీస్తున్న "కలసివుంటే కలదు సుఖం" అన్న చిత్రం మూడు వంతులు పూర్తి అయింది

తమిళ నాడులో జయప్రదమైన "బాగ పిరిసై" అనే తమిళ చిత్రాన్ని ఆధారం చేసుకొన్న ఈ చిత్రంలో యన్. టి రామారావు, సావిత్రి ప్రధాన భూమికలను నిర్వహిస్తున్నారు. దర్శకుడు శ్రీ తాపీ చాణక్య

దేశద్రోహులు

"దేశద్రోహులు" అనే పేరుతో శ్రీ రామాపిక్చర్స్‌వారు ఒక అపరాధ పరిశోధనా సాంఘిక చిత్రాన్ని తీస్తున్నారు.

శ్రీ జోళ్ళ సుబ్బారావుగారి దర్శకత్వాన తయారవుతున్న ఈ చిత్రం ఇప్పటికి దాదాపు సగంభాగం పూర్తి అయింది. ఇందులో యన్ టి రామారావు, దేవిక, గిరిజ, నరసింహరెడ్డి, శాంతారావు, గుర్తింపుదగిన నటిస్తున్నారు

* * *

కె. పి. ఆస్టన్‌గారి "కన్నకొడుకు" ఈ నెలలోనే విడుదల చేయాలని ప్రయత్నించబడుతున్నది ఈచిత్రంలో జగ్గయ్య, దేవిక, చాయాదేవి, రమణారెడ్డి మొదలగువారు నటిస్తున్నారు

దర్శకుడు "ముందడుగు" తీసిన శ్రీ కృష్ణారావు

* * *

మహేంద్ర పిక్చర్స్‌వారి "కృష్ణప్రేమ" త్వరలోనే విడుదల కాబోతున్నది జమున, బాలయ్య, రేలంగి కన్నారావు ఈ చిత్రంలో నటించారు.

1961 ఫిలిం డైరెక్టరీ

శ్రీ ఎ. పరంధామరెడ్డి సంపాదకత్వాన వెలువడిన "1961 ఫిలిం డైరెక్టరీ"మా కార్యాలయానికి చేరింది 164 పేజీలుగల ఈ డైరెక్టరీలో ఆంధ్రఫిలిం నటీనటులు, దర్శకులు, ఇతర సాంకేతిక నిపుణుల జీవితాలు పొందుపరచబడ్డాయి

స్టూడియోల, నటీనటుల, దర్శకుల అడ్రసులు కూడా ఇవ్వబడినాయి

ఈ డైరెక్టరీ ప్రచురణ కర్తలు కూడా ఎ పరంధామరెడ్డిగారే

అడ్రెసు 19, టైలర్స్ ఎస్టేట్ సెకండ్ స్ట్రీట్ కోడంబాకం, మద్రాసు-24.

స్వాగత గీతి

సాధుగత స్వాగతం!!
సమాగత నాయక వర్గానికి-
భారతీయ కమ్యూనిస్టు
కేంద్రకార్యవర్గానికి!!!

కళుకాలం కష్టాలకు గురియై
ఇల కొందరు నృపించిన
నష్టాలకు బలి బలియై
నిగ్గుతేలి నిలచిన నాయక
వర్గానికి ॥స్వా॥

వలస రాజ్య నిర్మాతల కదిలించిన
జాతి ఖ్యాతి దిశలన్నిట
వెలయించిన
పుడమి నడుమ శాంతి జ్యోతి
వెలిగించిన
పీడిత ప్రజ,నాయకవర్గానికి ॥స్వా॥

షష్టమ భారతీయ మార్క్సిస్టు
మహాసభల కరుదెంచిన
మేధావులకూ-
విజ్ఞులకూ, వైజ్ఞానిక వర్గానికి-
కవి, గాయక, నాట్య
కార్యులకూ ॥స్వా॥

—శివానంద్,
భాషాప్రవీణ

ఆంధ్ర ఫిలిమ్ ఛాంబర్ భవనంలో 8వ తేదీన "భార్యా భర్తలు" చిత్రనిర్మాత శ్రీ ఎ. వి సుబ్బారావు, దర్శకుడు ప్రత్యగాత్మలకు సన్మానం చేసినప్పుడు దృశ్యం. ఎడమనుండి కుడికి శ్రీ ప్రత్యగాత్మ, కాట్రగడ్డ నర్సయ్య, శ్రీ బాబీ, శ్రీ ఎ వి సుబ్బారావు

మార్చి 31వ తేదీన ఢిల్లీలోని విజ్ఞాన భవనంలో శ్రీమతి సావిత్రి ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ గండి అవార్డును స్వీకరించుతున్న దృశ్యం

మాయ

(4వ పేజీ తరువాయి)

బతికేకంటె సవ్వడేం నయం ఈ యేపారంలోకి దిగినాక మరీ నీచెం బతుకు జాయిస్తానాను నిన్న ప్పటయితే కూలికి పోయే దాన్ని, అందల డబ్బు డొక్కదు కాని ఇంత నీచెం నేనందల, డబ్బాశపడి ఇందలోకి దిగినాను కాని ఏటి బావుకున్నాను? ఊరోళ్లనీ, పోలీసోళ్లనీ పెంచడం అయిందితప్ప మరోళ్ళేదు సేతల కాణి మిగ్గోళ్లేదు సారా అమ్మకానికి దిగి, తాగేవోళ్ళని కొడిపేసు, నాను సెడ్డానాను. అన్ని యి దాలా సెడ్డానా బాబూ! ఇయాల వొంట సేయ్యాలంటె ఇంట్లో పొయ్యితప్ప ఇంకేమ్దుదు.. అందలైనా బుగ్గితప్ప కర్రపడ్డెనా నేదు. వోరం రోజులయి సుక్క సుక్కకైనా తేనేదు, అగ్గిసేదు ఇదిగో, ఇలా నాను సువ్వనేక బతుకుతుంటే, సెల మాయాలు - అనుకున్నటయాంకి అందలేదన్నెప్పి, పొయిన్న రేత్రి, ఇంటిమీదికి ఇరాకై సుట్టొక్కి పోనాడు ఎడ్డుబాబు దాన్తో నా సెరిత్తి పోనాను. ఆకిరిసుట్టు మల్లీ ఆడొచ్చే సరికి - సంద్రంల కెరటాలెగుస్తయి నూసేవా? — నా కడుపుల కోసం కుతకుతలాడత అలా సెగిసింది మామూలు కోపం వొస్తేనే నా నాలికి నిలబడదు ఆయాళ మరీ కిపాలెత్తి పోయున్నాను. ఎత్తిపోయుండి ఆణ్ణి కొడ్డుమీదెట్టి ఇడగడగీసినాను రొండు గలాసులు కూడ ఏసేసుకున్నానేమో - జేష్ట బతుక్కిదా బాబూ నాది! దాన్తో ఒళ్లెక్కక్క కోకలుచ్చుకునే సరికి సెత్తిమీద ఎర్రబుట్టక్కడే బదిలేసి సేసకెక్కడే పాకిపోన్న అయాళ పారిపోనాడు. నిన్న నీపని జేయిస్తీనాడు పీడరు బాబూ! నా మనసు అసలంతే ఇరిగిపోయింది. కిందటోరం పనాపరిగ్గ ఇయాళరోజున నాకూతుర్ని పట్టి జేయిస్తినాను. ఆరోయేడు జొరబడిందంతే! ఎందుకు పుట్టింది? ఎందుకు సచ్చింది? సెప్పేవోడెవడున్నాడు! ఏడీస్తేనినోడేకడుక్కున్నాడు ఏడ్సేసి సేనిలా తూనిలా పోయున్నాను. నువ్వు నూళ్లేదుగాని, పీడరుబాబూ! మీ యిళ్లల్ల పిల్లల కూడా అంత సెలకీ ఉండదు మొన్న పీర్ల పండక్కి సెప్పినన్నువ్వు - అరళ్ళపిల్లా పులేసికం ఫేస్తే ఆడ పిల్లేట్టి! పులేసికం యొయ్యడం ఏటి? అన్నెప్పి పూరు పూరంతా తిరగబడిపోనారు. సంబరాలాస్తే టేకెక్కి చినిమాల్లో డేన్సు డేన్సంతా ఆడి నూపించేది. పెద్దయితే ఏ చినిమాలో కయి నా ఏ బాబైనా తీసుకుపోదా అని ఆశెట్టుకున్నాను. కాని, బాబూ! నా సారాయాపారం నాశొంపదీసింది పొద్దుటేళ లెగిసిన కాణ్ణుంచి రేత్రిపడ కొండేసిందాకా సుందు మెగిసే కాసు కుసుంటేది పిల్లి, అల్లంత దూరాంల - ఎలా కనిపెట్టేదో ఏటో - పోలీసోళ్ళని నూసి నూడగానే 'అమ్మా, కుక్కలొస్తన్నాయ్, అమ్మా, కుక్కలొస్తున్నాయే' అని కేకేస్తా ఇంటికి పారొచ్చేది కేంయ్యిగానే టూబులు, గీబులు, గలాసులు, గిలాసులు అన్నీ యింటెనక సెత్తల దాయిస్సేదాన్ని పిల్లంటే పిల్లకాదు అంత సురుకైన పిల్ల, అయాళ్రోజున - ఇంకా సెల తిరగనేదు - ఆ పొద్దు కూడా 'అమ్మా కుక్కే! అమ్మా కుక్కే!' అని కేకేస్తే, రోజూనాగే అనుకొని సారాటూబులు దాసుకున్నానుగాని అటు నూసినానుగాను, పిల్ల జెంపేరత్తిపోయి, 'అమ్మా కుక్క కిరిసేసిందే' అంటే తొలీత గాబరా అయిపోన్న. ఆ యెనక 'నిన్నరక్కు రక్కిండే! ఏరే బయం నాదే' అన్నెప్పి దయ్యం జేయిస్తీనాను ఎర్రికుక్క కిరిసిందని కానుకున్నాకాని, ఆకిరికి ముత్తెలాటి పిల్లని కిడుపులబుట్టిన బంగారబొమ్మని నా సేతల్తో నాసే మట్టిల కలిసేసుకున్నాను. పీడరు బాబూ! సారాటూబులూ, గాజు గలాసులూ దాసుకున్నానుగాని కన్న కూతుర్ని దాసుకోనేక పోనానూ ఏం బతుకు బాబూనాది! నా మెంగుడు సారాపాలైపోనాడు. నా యేపారం పోలీసోళ్ళ పాలైపోనాడు. నా కూతురు కుక్కల పాలైపోనాది నీ! ఏటీ యేపారం? ఏటీ బతుకూ? అని నా మనసు మనసంతా ఇరిగిపోయింది. ఇలా ఇరిగిపోయి, కుమిలిపోయి నా నేడుస్తుంటే మామూలియ్య లేదన్నెప్పి ఎడ్డుబాబు ఈ కేసు తగిలించినాడు నిన్న టేళ నాకాడ గేలాంకాదు, గలానుకాదు, ఒక్క సుక్కయినా సారా నేదంటే నేదు. మిగిలినోళ్ళు ఇద్దరే పిల్లల్నాకు ఆళ్ళ మీద ఒట్టేసి సెప్పున్నాను నా మాట నమ్ము నమ్మకపో మొన్న టేళ ఎడ్డు బాబుని ఆయిదంగ అమరిమూదా నేసేసెప్పి కావేశం ఎట్టుకొని నిన్న టేళ నాకే మరియాదా జేయించి నాడా బాబు"

"అంచేత పీడరు బాబూ! వొందా కాదు, యాబయ్యాకాదు. ఓపాతికిస్తాను. అదిర్వడానికైనా, నన్నమ్ముకోవాల, నా మొగుణ్ణమ్ముకోవాల, నకెపోతే నా పిల్లల్నమ్ముకోవాల, ఏరే దార్నేదు అయితే-అమ్ముకునైనా సరే నీ డబ్బు నీకిస్తాను నీకిష్టం నామీదెందుకుండాల? ఇవ్వనేకపోతే నీ యింట్లో అంట్లు తోమిస్తాను అంట్లు తోమితే ఎంతిస్తావు? సెలముప్పయ్ రోజులికి సాలు గిస్తావు, అయిదిస్తావు. అంతేకద? ఈ కేసు ఓ వాయిదాలో తేలిపోతే నీకో గంటపని. ఒకోయిదా కాకపోతే రెండోయిదాలు, కాంపోతే మూడు ఎన్ని వోయిదాలయినా నువ్వు వోదిం చేదో గంటేకద!! కిసేరీల నువ్వపడ్డ కష్టానికి నీ యింట్లో ఆ కెల్లల్ల అంట్లు తోమి మరి నీ రుణం తీర్చుకుంటాను వొకరి కష్టంమీద దొకరు బతిగ్గూడదు అయిసయం నాకు తెల్లలావా? తెల్సు అంచేత, బాబూ! నా మాటనమ్ము. నామీద కనికారం గూపించు కేసోదించు, నీకష్టం నీకిచ్చి తీరుతాను. అందాక, ఇయిగో ఈపది వుంచు"

ఆమె దగ్గర్నుంచి డబ్బు తీసుకొనికి మూర్తి కిందుకోగాని నిగ్గు జేసింది. కాని పుచ్చుకొన్నాడు ముత్యాల మ్మ లేచి నిల్చుంది జామీను గనిపి కదలకుండా కూర్చుంటేఅతణ్ణి లేపకుంది "నీకాపి డబ్బులు నీకిస్తాను ఆ బాబుసేట దక్కు సెగుసెగు" అని అతణ్ణి బలవంతాన తీసుకుపోయింది

ఆమెసెలాగైనా సరే కేసులోంచి తప్పించి తీరాలనుకున్నాడు మూర్తి కేసు అబద్ధపు కేసని అతనికి గట్టి నమ్మకం తగిలిపోయింది. హెడ్డుకూడా కొద్దిగా పరిచయం అయాక, "అవును బాబూ! అబద్ధం కేసే అనుకోండి కాని, ఆళ్ళ సెల్లెం తలేసి మాట లన్నాదో తమరు విన్లేదు కనీసం, పొగాకైనా మర్యాదా చూపించింది కాదు అందుచేత మరి, ఈ చురక తగిలించేను." ఏం చెయ్యమంటారు? మీరు వాదించండి. మీ డ్యూటీ మీది. మా డ్యూటీ మాది" అన్నాడు.

కేసు విచారణ జరిగిన రోజున మధ్యాహ్నం ఒంటిగంటకి కోర్టంతా కిక్కిరిగా ఉంది హెడ్డుగారూ మరొక జవానూ సాక్ష్యం పలికేసు తరువాత, కోర్టు హాల్లోంచి ముందు ముత్యాలమ్మ, తరువాత మూర్తీ బైట కొచ్చేరు.

కరండాలో మూర్తిని ఒకవారకి పిల్చి, "ఏటవుతుంది బాబూ కేసు?" అని అడిగింది ముత్యాలమ్మ

సిగ్గుతుందనే ధైర్యం ఉన్నప్పటికీ బైటకలా చెప్పే ధీమా లేకపోయింది మూర్తికి

సాయంత్రం లోపున తీర్పుచేప్పేస్తా మన్నారు" అన్నాడు.

"జవాను బాబేలా పలికేడు?"

"గట్టిగానే చెప్పేడు"

"ఎడ్డుబాబు?"

పప్పులో కాలేసేరు అన్నీ తప్పులే చెప్పేరు అంచేత కేసుమంకిగ్గొచ్చు" అన్నాడు మూర్తి

నిజం చెప్పాలంటే సాక్షు లిద్దర్నీ గట్టిగా క్రాస్ పరీక్ష చేసి ఇద్దరు సాక్షుల్లోనూ ముఖ్యుణ్ణి బాగా బోల్తా కొట్టించినందుకు చాలా ఉత్సాహం ఉన్నాడు మూర్తి

"అయితే ఎడ్డు బాబు సాచ్చికం తేలిపోయినట్టే కిదు బాబూ?"

"తేలగొట్టేసం, నురేం ఫరవాలేదు"

"తేలగొట్టేస్తాడనుకున్నాన్లే"

"ఎలా అనుకున్నావు?"

"అనుకున్నాను"

"ఎలా?"

"ఎలానంటావా? అయితే ఇను. 'అయిపోద్దేదో అయిపోయినాదిగాని చూసేటంటావు ముతేలమ్మా' అనుకొని నిన్న వొచ్చినాడు బాబూ ఎడ్డుబాబు రేలా అప్పుడు నా నేటిచేయ్యడం బాబు! తేలగొట్టేస్తాడంటె కిట్నం సదివించుకొన్నాను. కోర్టువోం నిజం యేరేనిజం బాబూ! ఇన్ని సుట్లోచ్చి నాను కదా! జాకుబాగా ఎరికే! ఆళ్ళకి సాచ్చికం సరిగుంటే కాన, దేవానుబాబు నాగే ఎడ్డుబాబుకూడా బోనెక్కి గట్టిగ నిలబడిపోతే కేసే కుపుద్ది? సిచ్చపుద్ది బాబూ! ఈ సాచ్చిదార్లు వొకరొకవొకరూ బోనెక్కినాముందిద్దరూ కూడబలుక్కునే ఎక్కుతారు. ఆ యినక వొకరొందాల గుమ్మం వోరనిలబడి ఆడు సెప్పిందీదూ ఈడు సెప్పిందా దూయింటానే ఉంటారు కిటికీలకాడ నిలబడి బోనెక్కినోడికి సేతులూపుతానే ఉంటారు దూరాంగపొమ్మంటె ఆళ్ళ మనిసి మరోడు 'ఆల్లా'నిలబడి సాచ్చికంబాగా యిని, ఎళ్ళి రొండో సాచ్చిదార్తో సెప్పాస్తాడు అంచేత, బాబూ, కోర్టుల్లోంట అన్నియాలం నిలబడిపోతాయి. వొకరి సాచ్చికం వొకరు యిన్నా యినకపోయినా సాచ్చిదార్లు పోలీసుబాబులేకదా? తెల్లాల్లగిస్తే ఇలాటి కేసుల్లా యెయ్యి కేసుల్లా సెప్తారు. పీడరుబాబు సేత అడిగించినా - నువ్వయినా ఏటడుగుతావు? వొప్పుడు కేసన్ కాడ బయలెళ్ళినావు? ఎందరు బయలెళ్ళినారు? తెల్లబట్ట లేసుకున్నారా? యూనే పాకా లేసుకున్నారా? నడిసెళ్లేరా? సైకిళ్ళనూడెళ్ళేరా? మనిసిని తొల్త మీరందర్ల ఒపురుజూసినారు? ఎంత దూరాంల జూసినారు? సారా కొట్టి నావా? ఓపన జూసినావా? సారా కొట్టేయైనా సెకింగు సేసినావా! ఇలాగ ఇయేకదా బాబూ, నువ్వయినా అడగాల! ఆళ్లకియ్యన్నీ కొట్టివసేండి, అంతా యిన్నాక 'సాచ్చికం సరిగుంది. తేడా లేన్నేవు. ఉన్నా అయినా నిన్నయి లేదాలు అంచేత దెమూనాకట్టు లేకపోతే దెయిలుకిపో' అంటాడు మేస్ట్రీటుబాబు. మూడు సుట్లు మూడబొద్దం కేసుల్ల గొండొందలు - రకతం రకతం - దెరిమా నా చెల్లించినానుగదా! అంచేత బాబూ, ఏటీ సొదజెప్పి నిన్న నా బాబుకి సదివించుకొన్నదేదో సదివించుకున్నాను ఉచ్చుకున్న దుచ్చుకున్నాడుగాని ఆయెనక బోనెక్కి ఏం మాయుజేస్తాడో అని బయం పడతానే ఉన్నాను తేలగొట్టేసినాడుగదా! మరితే బయం నేదు అని" మూర్తికి ధైర్యం చెప్పింది ముత్యాలమ్మ కొప్పి ఏమనుకొందో ఏమిటో "నువ్వుకూడా గట్టిగ బాగానే అడిగినావు బాబూ! కొల్తోడికని బయంపడ్డానుగాని బాగానే అడిగినావు. నువ్వడుగుతుంటే తొలిసాచ్చిదారు దేవానుబాబు, జెజ్జాల్లిపోనాడు ఎడ్డుబాబుకూడా నువ్వలా అడక్కపోతే తత్తరబిత్తరలాడ్తే! నా నిన్నాను, నూసినాను. దగ్గిరున్నానుగదా! గట్టిగ బాగానే అడిగినావు" అని మూర్తిని మెచ్చుకుంది.

మంచు విడిపోయినట్టుగా కేసంతా ఎందుకంత కులభంగా విడిపోయిందో అర్థం యేసరికి బుంగలోంచి గాలి పోయినట్టు, చప్పబడిపోయేడు. మూర్తి కేసు కొట్టేసిన తరువాత కొరదా డబ్బు ఇవ్వబోయింది ముత్యాలమ్మ. మూర్తికి చాలా సిగ్గువేసి నసిమిరా పుచ్చుకోనన్నాడు చేసేదేంలేక, కణుకుతూన్న చేతుల్తో డబ్బు తిరిగి పట్టుకు వెళ్ళిపోయింది ముత్యాలమ్మ

మూర్తికి అంతా అసందర్భంగానూ, కనకట్టు కట్టినట్టుగానూ, మాయగానూ తోచింది.

సారా, అసలుకి దొరకలేదు. దొరికిందని కేసు పెట్టేక దొరకలేదని తిరిగి తేలగొట్టేసేరు విషయం జరగలేదు. జరగనివిషయం జరిగిందన్నారు. జరిగినదని చెప్పబడిన జరగనివిషయం జరగలేదన్నారు కేసు. ఉంది లేదు. అంతా మాయచేసేరు. కాని—

ముత్యాలమ్మ గురించి ఆలోచిస్తూ, "కాని, ఈ మాయ మధ్య ఎంతటి బాధ!" అనుకున్నాడు మూర్తి.

అప్పుడతనికి పెద్ద ప్లీడరుగారు గుర్తొచ్చేరు "ఆయన మాయనే తెలుసుకున్నారు కాని బాధని తెలుసుకోలేదు" అనుకున్నాడు. మూర్తి.

నిజంగా తెలుసుకోలేదా! తేళపట్టించుకోలేదా! ఈ "మాయాప్రపంచం"లో ముత్యాలమ్మలాటివారున్నారని ఆయనకి తెలియదా?

తెలీదూ?!

గుడ్‌గాడ్! ఎందుకు తెలీదు! తెలిసీ పట్టించుకోరంతే!

వియత్నాం విద్రోహ ప్రభుత్వానికి అమెరికా మద్దతు

లావోస్‌లో విద్రోహాన్ని రెచ్చగొట్టింది అమెరికా, తన పన్నాగంవిఫలమయ్యేప్పటికి ఇప్పుడు తటస్థ ప్రభుత్వ స్థాపనకూ అంగీకారమే నంటున్నది ముందు యుద్ధవిరమణజరిగి ఆ పిమ్మట 14దేశాల సమావేశం జరగాలని కోరుతున్నది. లావోస్ లోని విద్రోహ సైన్యంపై పాథెట్ లావో సేనలు విజయపరంపర సాధిస్తూండడమే అమెరికా ముందుగా యుద్ధవిరమణ జరగాలని కోరడానికి కారణం

లావోస్‌లో వియత్నాం విద్రోహ ప్రభుత్వానికి ఒక పథకం ప్రకారం అమెరికా మొదటినుండి ఎలా సాయం అందజేస్తూవచ్చిందో వివరిస్తూ లావోస్ రాచరిక ప్రభుత్వ సైన్యాధికారి (సోవన్నాఫౌమా ప్రభుత్వం) కర్నల్ హువాన్ ఇటీవల ఒక పోలిస్ రచయితకిచ్చిన గోప్తీలో వెల్లడించారు.

ఆయన ఇలా అన్నారు

"నేను లావోస్ ప్రభుత్వసైన్యంలో ఒక కర్నల్‌ను. నన్ను రాజు నియమించారు నాకు కమ్యూనిస్టులతో ఎట్టి సంబంధాలు లేవు. నేను వియంతియాన్‌లోని కేంద్ర కార్యాలయంలో పనిచేశాను. ఆ తరువాత అడ్వకేట్ జనరల్ డిపార్టుమెంటులో జడ్జి హోదాలో పనిచేశాను.

"నేను లావోస్ గతము, గత చరిత్రను అవలోకనంచేస్తూ ప్రారంభిస్తాను. లావోస్ వియత్నాంలో మాదిరిగానే లావోస్ రాజ్యంలోకూడా వలసవాదులకు, ముఖ్యంగా ఫ్రెంచి సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగానే పోరాటం సాగింది ఆ దశలో సోఫానోవాంగ్ నాయకత్వాన "నియోలావో హక్సత్" (విక్వసంఘటన క్రింద దేశంలోని విప్లవశక్తులన్నీ సమైక్యమైనాయి. సోఫానోవాంగ్‌కు స్వంత సాయుధదళాలున్నాయి వాటికి పాథెట్ లావో దళాలని పేరు వాటి ఆధ్వర్యాన్నా సామనువా, ఫాంగ్‌సలే రాష్ట్రాలున్నాయి. 1954 నాటి జెనీవా సమావేశంఫలితంగాలావోస్‌లోమిశ్రమ ప్రభుత్వం ఏర్పడింది మిశ్రమప్రభుత్వం ఏర్పాటుకు, పాథెట్ లావో ప్రజాదళాలకు, వియంతియాన్‌లోని లావోస్ రాజుకూ మధ్య జరిగిన ఒప్పందం ఆధారంగా వుంది ఇది దేశ భక్తియుత సహకారం అని చెప్పాలి అటు రాజుకూ, ఇటు పాథెట్ లావో దళాలకూ దేశంలో తగు బలమైన స్థానముంది ఇప్పటి మాదిరిగానే అప్పుడుకూడా ఈ మిశ్రమ ప్రభుత్వ నినాదం - "శాంతి, తటస్థవిధానం, లావోస్ సంపదైశ్వర్యాభివృద్ధి"

"తరువాత పాథెట్ లావో దళాలను రాజరిక సైన్యంలో చేర్చుకున్నారు. మిశ్రమ ప్రభుత్వానికీ, పాథెట్ దళాలకూ మధ్య కుదిరిన ఒప్పందానుసారం వివిధ సైనికోద్యోగులకు పదవులూ, జీతాలూ లభించాయి పోతే వికిలాంగులకు సాంఘిక భద్రతా, సహాయం లభించాల్సివుంది. మమ్మల్ని ఎదుర్కొంటున్న పెద్ద అవరోధ వెంకటి దీనితో తొలగిపోయినట్లే అవుపించింది ... కాని, దక్షిణవియత్నాంలోమాదిరిగానే లావోస్‌లో కూడా ఫ్రెంచివాళ్ళ పలుకుబడి స్థానే అమెరికా పలుకుబడి హెచ్చింది. పాథెట్ లావో సైన్యాన్ని రెండు దళాలకు (బెటాలియన్లు) తగ్గించారు. ఈ సందర్భంలో నేనొక విషయాన్ని అరమరికలు లేకుండా చెప్పదలచాను. ఏమంటే, మిశ్రమపు ప్రభుత్వానికీ, పాథెట్ లావో దళాలకూ మధ్య కుదిరిన ఒప్పందాన్ని పాటించి, పాథెట్ లావో దళాలు ఎంతో నమ్మకంతో తేసు 80 వేల రైఫిళ్ళనూ, 8 లక్షల తూటాలనూ చేజారకుండా రాచరిక సైన్యానికి స్వాధీనపర్చింది నిరాయుధులైన సైనికులను ఇళ్ళకు పంపివేశారు.

"ఆ తరువాత అమెరికా ప్రభుత్వ ప్రోత్సాహంతో సైనిక తిరుగుబాటు వచ్చింది మరో కొత్త ప్రభుత్వం ఏర్పడింది ఈ ప్రభుత్వం వెంటనే పాథెట్ లావో నాయకులను అరెస్టు చేయడం ప్రారంభించింది

"ఈ సందర్భంలోనే పాథెట్ లావో నాయకులు సోఫానోవాంగ్, కర్నల్ సింగ్ పావో, మరో 24 మంది ముఖ్య నాయకులు అరెస్టు చేయబడ్డారు. ఆ సమయంలో ఈ కొత్త ప్రభుత్వం ఆ మిగిలిన రెండు పాథెట్ లావో దళాలను కూడా వెంటనే నిరాయుధం చేయ ప్రారంభించింది

"సరిగ్గా ఈ సమయంలోనే ఆశ్చర్యం కొల్పే సంఘటనలు జరగనారంభించాయి. తనపన్న అదనంగా రెండు దళాలు ఎక్కువ సంఖ్యగల కర్రు (విద్రోహ) సేనలు తరను చుట్టుముట్టినా పాథెట్ లావో సైనికులు తమ కుటుంబాలను వెంటతీసుకొని, అనేక పోరాటాలు విజయవంతంగా నడపగలిగారు. చక్రబంధాన్ని చీల్చుకున్నారు. తరు పూర్వపు గెరిల్లా స్థావరాలకు వెళ్ళి ఎదురుదెబ్బ తీయడానికి సంసిద్ధులైనారు

"పోరాటం నూతన రూపం ధరించింది ఈ వెల్లువకు వ్యతిరేకంగా మరో 'శక్తి'ని తయారు చేయాలని అమెరికా నిర్ణయించుకుంది దేశభక్తులకు వ్యతిరేకంగా కాథెక్ కాంగ్‌లీ నాయకత్వాన ఎదురుపోరాటం నడపాలని నిర్ణయించింది అడ్డాలమేడలో నివసించేవారు ఇళ్లన్నీ వదిలి రాదన్న సామెత మీకు తెలుసుగదా! సరిగ్గా ఈ సామెత అమెరికన్లకు వారు సృష్టించిన సైన్యానికి వర్తిస్తుంది వియంతియాన్ (రాజధాని)లో మరో సైన్య తిరుగుబాటు వచ్చింది ఈ దళాలు కాథెక్ కాంగ్‌లీ ప్రభుత్వాన్ని తన చేతుల్లోకి తీసుకోలేదు. అమెరికా నాయకత్వాన కూలద్రోయబడ్డ జాతీయ ప్రభుత్వానికి (సోవన్నాఫౌమా ప్రభుత్వం కాంగ్‌లీ అధికారం అప్పచెప్పాడు

"అప్పటి కింకా పాథెట్ లావోను సూర్చి ఫౌమా ప్రభుత్వం చర్చించనే లేదు థాయ్‌లాండ్ నుండి మాదేశంపై దాడి ప్రారంభమైనప్పుడే మేము, దేశభక్తులకూ, స్వాతంత్ర్య ప్రియులకూ పిలుపు నిచ్చాం. అప్పుడు జాతీయ సమైక్యతా పోరాటంలోకి పాథెట్ లావో కూడా చేర్చుకోబడింది. ఈ సేనలు వియంతియాన్ శివార్లలో గొప్ప పోరాటాలు నడపాయి రాజధాని విముక్తయినేను జోక్యందార్లు (అమెరికా నాయకత్వాన వున్న విద్రోహసేనలు) ఒక్క వంటగానే స్వాధీనపర్చుకోవడమే మన్నట్లు ప్రతిదీలను విచారిస్తున్న సందర్భంలో వెల్లడైంది కాని వాస్తవానికి విద్రోహ వర్గాలకు ఎన్ని విమానాలున్నా, మీకాంగ్ మీదుగా నగరంపై ఎంత భారీఎత్తున్నా, తుపాకిగుళ్ళ వర్షం కురిపించినా, ఎన్ని టాంకులూ, సైనిక విమానాలున్నా, వియంతియాన్‌లోకి శత్రువు ప్రవేశించడానికి నాలుగు రోజులు పట్టింది. నగరాన్ని తన పూర్తి ఆక్రమణ క్రిందకు తెచ్చుకోడానికి వారంరోజులకు పైగా పట్టింది.

"ఇది చాలా తీవ్ర పరిణామం వియంతియాన్‌పై జోక్యం కల్పించుకొన్న విద్రోహ సేనల్లో అనేకమంది అమెరికన్లు వున్నారు. వారు పాథెట్ కాన్పర్లనుండి తరు పరిశీలన కేంద్రాల ద్వారా శతఘ్ని గుళ్ళవర్షం కురిపించారు. ఈ దురాక్రమణదార్లలో థాయ్‌లాండ్ సేనలకు చెందిన అన్ని శాఖలవారూ, ఫిలిపైన్స్, తైవాన్, దక్షిణ వియత్నాంలకు చెందిన అనేకమంది సైనికోద్యోగులుకూడా ఎక్కువమందే వున్నారు.

"ఈ దళాలో సోవన్నాఫౌమా కాంబోడియా రాజధానిఫ్నాంఫెన్‌కు వెళ్ళిపోవాల్సి వచ్చింది తనస్థానంలో తన ప్రతినిధిగా వ్యవహరించవలసిందనీ మంత్రి క్వినిమ్ పాల్సెనాకు అధికారమిచ్చారు. సోవన్నాఫౌమా చట్టబద్ధ ప్రభుత్వానికి సహకారం అందించవలసిందిగా మేము అనేక దేశాలకు విజ్ఞప్తి చేశాం అమెరికన్లు బాహాటంగానే విద్రోహ సేనల పక్షం వహించారు వీరు కాథెక్ కాంగ్‌లీతో సైనికులపై పనిచేస్తుండి, రాయబార కార్యాలయం గది కిటికీలకుండి, తన స్వన్నాలు అమెరికన్లు "పైలెట్లు" సహకరిస్తూంటే అమెరికన్లు "పైలెట్లు" [illegible] మేము శత్రువులపై [illegible] మేమిటో స్పష్టమే-రాజధాని వియంతియాన్‌ను పట్టుకోవడం, అక్కడొక కీలుబొమ్మ ప్రభుత్వాన్ని నెలకొల్పడం ప్రజాతంత్ర శక్తులన్నింటినీ తుడిచిపెట్టడం, ఆ తరువాత దేశాన్ని ఉత్తర వియత్నాం ప్రజారిపబ్లిక్‌కూ, నవజాతీయ వ్యతిరేకంగాదురాక్రమణ స్థావరంగా మార్చడం ఇదీ మా శత్రు

(మిగతా 8వ కాలంలో

అభివాదనలు

—అడ్డుమిల్లి

అభివాదనలు నీకు అజేయ మానవా
అందుకొనుమయ్య హార్దిక వందనాలు!
అలనాడె అకోబరి పవయ్య లేకెళు తెంపితివి
ముట్టబొమ్మలను మనుజులుగ మార్చితివి
మానవాళికి మరో బ్రదుకు చూపించితివి
సోవియట్ మానవా! సెల్యూటు నీకు! ॥అభి॥
అరుణోదయపు కాంతి అందరికి పంచితివి
మనిషి మనిషిని దోచు వ్యవస్థను కూల్చితివి
ప్రకృతిని జయించి పరమాణువును గెలిచి
మానవుని అనంతునిగ మేదినిలో నిలిపితివి! ॥అభి॥
మానవుడె దేవుడిక వాడు సర్వాంతర్యామి
అందుగల డిందులేడను వాదమే అసలుండదు
భూనభోంతరాళాలెందుచూచిన మనిషి రూపె
ఆ మనిషి శాంతి దూత అతని జండా ఎరుపు! ॥అభి॥

నేటి ప్రపంచం

(కిటకాలం తరువాయి)

వుల ఎత్తు.

"పెద్దఎత్తున జారంతోలుపాటు హోరాహోరీ పోరాటం జరిగినా ఎక్కువ నష్టాలు లేకుండానే కాథెక్ కాంగ్‌లీ తన దళాలను ఉపసంహరించుకోగలిగారు. అయితే ఆయన్ని శత్రువులు అణచివేశారనుకుంటే పొరపాటు అంచనా కాగలదు. కాంగ్‌లీ బలం మరింత పెరిగింది. ఆయన దళం ఇంకా గట్టిగా తయారైంది. అనేకమంది వాలంటీర్లు ఆయన దళంలో చేరారు. ముఖ్యంగా దేశభక్తులైన విద్యార్థులు, తదితర యువకుల నుండి వారువచ్చారు, వెనుకడుగు వేయడానికి బదులు, జార్స్ మైదానంపై సమగ్ర కేంద్రీకృత పోరాటం నడుపడానికే అడే నాంది ప్రస్తావనయింది ఈ మైదానంలోనే మేము పాథెట్ లావో దళాలతోకలసి సమైక్యపోరాటానికి ఉపక్రమించాం. అక్కడినుండి ముందుకే మున్ముందుకే సాగిపోయాం. దారిలో అవుపించే శత్రుశిబిరాలను ధ్వంసంచేస్తూ సాగిపోయాం. విజయపరంపరసాధిస్తూ, తుదకులావోస్ అంతటికీ సుకుటాయమానంగా తయారైన ఆ మైదానంలో తిరుగులేని ప్రజాశక్తి అజేయులై నిలవాం. విభవకేంద్రం, సప్లయి డ